

హైదరాబాద్ వార్త

పెట్రోల్ బంకుల్లో మాయగాళ్లు

-ట్యాంపరింగ్‌తో వినియోగదారులకు కుచ్చుటోపి
-10లీటర్లు పోయిస్తే వచ్చేది 9లీటర్లే...
అప్రమత్తత లేకుంటే జేబులకు చిల్లుపడినట్లే ..

హైదరాబాద్, మార్చి 28,ప్రభాతవార్త: నగరంలోని బోడుప్పల్‌కు చెందిన వినీత్‌కు చెందిన కారులో ఫుల్‌ట్యాంక్ కావాలంటే 42 లీటర్లు పడుతుంది. గత రెండుమూడురోజులుగా పెట్రోల్ కొరతపై పుకార్లు రావడంతో బంక్‌కు వెళ్లిన వినీత్ ఫుల్‌ట్యాంక్ చేయాలని సదరు నిర్వాహకులను కోరగా అందులో 50 లీటర్లు కొట్టారు. దీన్ని గమనించిన వినియోగదారుడు అసలు ఫుల్ ట్యాంక్ కావాలంటేనే 42 లీటర్లు సరిపోతుందని..కాని 50లీటర్లు (8లీటర్లు ఎక్కువ) పట్టడం ఏలా సాధ్యమని ప్రశ్నించారు. దీంతో కాసేపు వారిద్దరిమధ్య వాగ్వాదం జరిగింది. బంక్ నిర్వాహకులు చిప్‌తో ట్యాంపరింగ్ చేస్తున్నారని వినియోగదారుడు ఆరోపించారు. ఇలా నగర వ్యాప్తంగా పలు బంకుల్లో ఇలాంటి మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. పెట్రోల్ వచ్చేసమయంలో ముఖ్యంగా పనిచేసే పల్సర్‌లను ట్యాపరింగ్ చేయడం వల్ల 10లీటర్లు వచ్చేది 9లీటర్లే వస్తున్నట్లు తెలుస్తుంది. అనుమానం వచ్చినవాళ్లు పట్టిస్తే ప్రైవేట్ పంచాయితీల్లో నయానో బయానో చెల్లించి మెప్పిస్తున్నారు. దీంతో సామాన్యుడి జేబులకు లక్షల్లో చిల్లులు పడుతున్నాయి. ఈమోసాలనుండి బయటపడాలంటే వాటిని ఎలా గుర్తించాలో మనం కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలి. లేదంటే మన పెట్రోల్,డీజిల్, ఖర్చు భారం మన నెల బడ్జెట్ పై ప్రభావంచూపుతుంది. ఈతరహా మోసాలు నగరంలోని కొన్ని పెట్రోల్ బంకుల్లో హెచ్చుమీరుతున్నాయి.

పల్సర్లలో మార్పులు..

పెట్రోల్ పోసే యంత్రంలో పల్సర్ల ఉంటాయి. ఇవి పెట్రోల్ పోసే వర్కర్లు నిర్దేశించిన విధంగా పెట్రోల్ విడుదల చేస్తాయి. పెట్రోల్ విడుదల చేయడంతో పల్సర్లదే కీలక పాత్ర. అయితే వీటి పైనే కొందరు అక్రమార్కులు దృష్టి సారించారు. ఈపల్సర్ల మార్పులు, చేర్పులు చేసి పది లీటర్ల పెట్రోల్ కొట్టిస్తే తొమ్మిది లీటర్లే బయటికి వచ్చే విధంగా ట్యాంపరింగ్ చేస్తున్నారు. బయటికి కనిపించే మీటరు రీడింగ్ మాత్రం పది లీటర్ల ఉంటుంది. నగదు సైతం అదే పది లీటర్లకు చూపిస్తుంది. ఎక్కువ మొత్తంలో కొట్టించుకునే క్రమంలో ఈ రకమైన మోసాలకు డీలర్లు తెర తీస్తున్నారు.. ప్రధానంగా పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు ఉన్న ప్రాంతంలో ఎక్కువగా జరుగుతున్నాయి. నగరంలోని చాలా బంకులపై ఇప్పటికే ఆరోపణలు ఉన్నాయి. చాలా బంకుల్లో ఖాళీ సీసాల్లో పెట్రోల్ కొట్టమంటే కొట్టకపోవడంతో టాంపరింగ్ చేస్తున్నట్లు ఆయా బంకులపై అనుమానాలున్నాయి. పెట్రోల్,డీజిల్ కొట్టేందుకు ఒకటే మిషన్ ఉండగ అందులో కేవలం పెట్రోల్ లేదా డీజిల్ నాజిల్స్‌ను మాత్రమే వినియోగిస్తున్నారు. దీనికి కారణం పల్సర్స్‌లో టాంపరింగు చేయడం వీలు కాదని వినియోగదారులు గుర్తించే అవకాశముంటుందని ప్రత్యేకంగా డీజీల్ లేదా పెట్రోల్ నాజిల్‌లో ఉపయోగించే చోటే పల్సర్లను మారుస్తున్నట్లు సమాచారం. ఈ మోసాలను గుర్తించి ఆందోళన చేసిన సమయాల్లో ప్రైవేట్ పంచాయితీలు పెట్టి పరిహారం చెల్లించడంతో వివాదాలు కనుమరుగవుతున్నాయి.

అనుమానం వస్తే అక్కడే చెక్ చేసుకోవచ్చు...

మీరు పెట్రోల్ డీజిల్ కొట్టించేటప్పుడు తక్కువ వచ్చినట్లు అనుమానం వస్తే వెంటనే అదే పెట్రోల్ బంకులో చెక్ చేసుకోవచ్చు. అందుకోసం బంకుల్లో 5లీటర్ల క్యాన్లు అందుబాటులో ఉంటాయి. వాటిలో పోసి చూసుకొని ఎంత వస్తుందో చూడాలి. తక్కువగా వస్తే సదరు పెట్రోల్ బంకు పరిధిలోని తూనికలు కొలతల అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. అంతే కాకుండా ఫ్యూయల్ నాణ్యంగా లేకపోయినా, నాసీరకంగా ఉన్నా అదే పెట్రోల్ బంకులో ఫిల్టర్ పేపర్ టెస్ట్ ఉంటుంది. దాన్ని కూడా మీరు అడిగి చేయించుకోవచ్చు. ప్రతి పెట్రోల్ బంకుల్లోనూ ఈరెండు టెస్ట్‌లను ఉచితంగా చేస్తారు. ట్యాంపరింగ్‌తో వినియోగదరులను నిలువునా దోచుకుంటున్న వ్యాపారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్ వాడీల పరిపుష్టికి పూర్తి సహకారం

-కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

చిన్నారులకు బ్యాగులు,వాటర్‌బాటిల్స్ అందిస్తున్న కేంద్రమంత్రి.

బేగంపేట మార్చి 28,ప్రభాతవార్త
అంగన్ వాడీలను పరిపుష్టం చేసేందుకు, ఆధునీకరించేందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తా అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని భగవంతాపూర్,పాటిగడ్డ,విక్టోరియా రాణిగంజ్,సాంబమూర్తి నగర్‌లలో అంగన్ వాడీ కేంద్రాలను కిషన్ రెడ్డి సందర్శించారు.చిన్నారులను ఆర్థికంగా పరిపుష్టిగా ఉంచేందుకు ప్రారంభించిన అంగన్ వాడీ కేంద్రాలు కొన్ని అసౌకర్యాలతో ఉన్న విషయాన్ని తెల్సుకున్న కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి శనివారం సికింద్రాబాద్ పార్లమెంట్ సనత్‌నగర్ నియోజకవర్గంలోని పలు అంగన్ వాడీ కేంద్రాలను సందర్శించారు.ఆయా కేంద్రాలు అసౌకర్యాలతో ఉన్న విషయం తెల్సుకుని వాటికి కావాల్సిన వసతులను సొంత నిధులతో మరమ్మతులు చేయించిన కిషన్ రెడ్డి శనివారం వాటిని ప్రారంభించారు.ఆయా సెంటర్ల అవ సరాలకు అనుగుణంగా రంగులు వేయడం,వంట సామాగ్రి అందించడం, చిన్నారులకు వాటర్ బాటిల్,బ్యాగ్‌లను కిషన్ రెడ్డి అందించారు.ఈ సందర్భంగా ముందుగా బేగంపేట భగవంతాపూర్ లో రంగులు వేసి సుందరంగా చేసిన అనంతరం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే చిన్నారులకు ఆరోగ్యకరమైన భోజనం లేకుంటే వారు వివిధ రకాలైన జబ్బుల బారిన పడే అవకాశం ఉంటుందని,అందుకే వారిని మరింత పరిపుష్టిగా ఉంచేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానన్నారు.ముఖ్యంగా కొన్ని అంగన్ వాడీ సెంటర్లలో శౌచాలయాలు సరిగా లేవని,రంగులు వెలసి పోయి ఉన్నాయని వాటన్నింటినీ తాను పరిగణనలోకి తీసుకుని ఒకటొకటిగా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా బెంచీలు,టేబుల్స్,కిచెన్ మెరుగుదల కోసం ప్లేట్లు ,గ్లాసులు,కిట్ సామాగ్రి,ఆడుకునేందుకు బొమ్మలు,చదువుకునే పుస్తకాలు,అవసరమైన ఇతర వస్తువులు,ఆరోగ్య పరిరక్షణ కోసం కావాల్సిన కిట్లు,తల్లులకు సంబంధించిన కిట్లు అవసరమైన చోట తాగునీటి సౌకర్యం కల్పించడం,లైటింగ్ ఏర్పాటు ఇతర అవసరమైన పరికాలను అందిస్తున్నామన్నారు.అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆరోగ్య సిబ్బంది,పోషణ అభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తూ ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు.

ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన కిషన్ రెడ్డి అంగన్‌వాడీల అభివృద్ధితో పాటు చిన్నారుల భవిష్యత్‌ను కోసం కిషన్ రెడ్డి కృషి చేయడాన్ని పలువురు అభినందిస్తున్నారు. కేంద్ర మంత్రి వెంట మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి,సికింద్రాబాద్ మహంకాళీ జిల్లా బీజేపీ అధ్యక్షులు భరత్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి నె మలి ఆనంద్,మాజీ అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, అశోక్‌యాదవ్,విజ్జిలాల్,మహేష్,టి.శ్రావణ్, బాబురావు,సత్యనారాయణ, మహరాజ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మెగాక్లీన్ స్వీప్ డ్రైవ్‌కు విశేష స్పందన

-చెత్తరహిత సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ధ్యేయం : సీఎంసి కమిషనర్ సృజన

క్లీన్ స్వీప్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ, సీఎంసీ కమిషనర్ సృజన తదితరులు

శేలింగంపల్లి,మార్చి 28 ప్రభాతవార్త : చెత్తరహిత సైబరాబాద్ మునిసిఫల్ కార్పొరేషన్ ధ్యేయంగా పనిచేస్తున్నామని సీఎంసి కమిషనర్ సృజన అన్నారు. సైబరాబాద్ మునిసిఫల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నుంచి మణికొండ వరకు దాదాపు 22 కిలోమీటర్ల వరకు నిర్వహించే సైబరాబాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ (సీసీఎస్‌డి) డ్రైవ్‌లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీతో కలిసి సీఎంసి కమిషనర్ సృజన,జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే, అధికార బృందం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ మునిసిఫల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన మాట్లాడుతూ.. సైబరాబాద్‌ను సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నామని, ఇందులో భాగంగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆమె తెలిపారు.క్లీన్ సిటీ కార్యక్రమంలో భాగంగా నేడు దాదాపు 22 కిలో మీటర్ల మేరకు 44 బృందాలుగా ఏర్పడి దాదాపు 953 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి వాటిని డంపుయార్డుకు తరలించటం జరిగిందని, అదే విధంగా 186 ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించటంతో పాటు 65 వీదిదీపాలను పునరుద్దరించటం జరిగిందన్నారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అదే విధంగా చెరువుల సుందరీకరణతో పాటు పార్కుల అభివృద్ధి,గ్రీనరీ వంటి అంశాలపై దృష్టిసారిస్తున్నామన్నారు. పీఏసీ ఛైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. సైబరాబాద్ మునిసిఫల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా క్లీన్ స్వీప్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని, పటాన్‌చెరు, బీహెచ్‌ఈఎల్,నల్లగండ్ల ఫ్లైవర్,మల్కంచెరువు, కాజాగూడ,లాంక్ హిల్స్, మణికొండ,వరకు క్లీన్‌స్వీప్ కొనసాగుతుందన్నారు. డ్రైవ్‌లో భాగంగా 15 మంది పారిశుద్యకార్మికులు నియమించడతారని, చెత్త సేకరణ కోసం ఒక్కో విభాగానికి ఒక టిప్పర్, ఆటో, ఇవ్వడం జరుగుతుందన్నారు. సీఅండ్ డి వ్యర్థాలను క్లియర్ చేయటానికి ప్రతి రెండు విభాగాలకు ఒక టిప్పర్, జేసీబీ ఇవ్వడం జరగుతుందన్నారు. సమర్థవంతంగా పనులు నిర్వహించేందుకు అన్ని విభాగాల సమన్వయం చేస్తున్నారన్నారు. ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్,విద్యుత్,శానిటేషన్ అన్ని విభాగాల సమన్వయంతో క్వీన్‌స్విప్ కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథరెడ్డి, మారబోయిన రాజుయాదవ్,గణేశ్ ముదిరాజ్,శ్రీనివాస్ యాదవ్,మంత్రిప్రగడ సత్యనారాయణ, చింతకింది రవీందర్ గౌడ్,ప్రభాకర్‌రెడ్డి, శశాంక్,పవన్, లక్ష్మణ్,సాయి,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బోసిపోయిన పెట్రోల్ బంక్‌లు

-సిఎన్‌జి గ్యాస్‌కు బారులు తీరిన ఆటోలు, కార్లు

వాహనదారులు లేక ఖాళీగా దర్శనమిస్తున్న ఇందిరాపార్కు సమీపంలోని ఓపెట్రోల్ బంక్

హైదరాబాద్, మార్చి 28,ప్రభాతవార్త: గత వారం రోజులగా పెట్రోల్ కొరతపై వదంతులు రావడంతో నగర జనం పెట్రోల్ బంకుల ముందు గంటల కొద్ది నిలబడి బైక్‌లు, కార్లతో కిలో మీటర్ల కొద్ది లైన్లు కట్టి మరీ ఒకొక్క ఫుల్‌ట్యాంక్ చేయించుకున్నారు. అయితే తాజాగా ఆయా బంకులు ఇప్పుడు బోసిపోయి కనిపిస్తున్నాయి. వాహనదారులు లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి. తాజాగా లోయర్‌ట్యాంక్‌బండ్ ఇందిరాపార్కు సమీపంలోని ఓపెట్రోల్‌బంక్‌లో కొతనాలుగైదు రోజులుగా చాలా హడావిడీ కనిపించింది. కానీ శనివారం సదరు పెట్రోల్‌బంక్‌లు కేవలం అక్కడ పనిచేసే వారు తప్పితే వాహనాలు కనిపించలేదు. దీంతో సదరు పెట్రోల్ బంక్ నిర్వాహకుడిని అడగగా ఒకొక్కరు వారం రోజుల సరిపడా పెట్రోల్, డీజిల్ కొట్టించుకున్నారు. అందుకే పెట్రోల్‌బంక్‌లు ఖాళీగా ఉన్నాయని సమాధానమిచ్చారు. ఇలా నగరంలోని చాలా పెట్రోల్‌బంక్‌ల్లో ఇదే పరిస్థితి నెలకొంది. అయితే సిఎన్‌జి గ్యాస్ కష్టాలు మాత్రం ఆటోవాలాకు తప్పడం లేదు. గత వారం రోజులుగా బంక్‌ల ముందు కిలోమీటర్ల కొద్ది రద్దీ కనిపిస్తునే ఉంది.

99 రోజుల కార్యాచరణలో భాగంగా కాప్రా సర్కిల్‌లో కమిషనర్ క్షేత్ర పర్యటన

అధికారులతో సమస్యలను తెలుసుకుంటున్న కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

హైదారాబాద్, మార్చి 28 ప్రభాతవార్త : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మల్కాజిగిరి నగర పాలక సంస్థ కమిషనర్ వినయ్ క్రిష్ణారెడ్డి కాప్రా సర్కిల్ పరిధిలో విస్తృతంగా క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్ రావ్ నగర్ డివిజన్‌లోని అనుపురం కాలనీ, కందిగూడ, కుషాయిగూడ ప్రాంతాలను సందర్శించిన కమిషనర్, అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.అనుపురం కాలనీలో రహదారుల పక్కన పేరుకుపోయిన డెబ్రీస్, ఎలక్ట్రికల్ మరియు కేబుల్ వైర్లు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని గుర్తించిన ఆయన, వెంటనే వాటిని తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు మార్జిన్లను వారానికి కనీసం ఒకటి లేదా రెండు సార్లు శుభ్రపరిచేలా క్రమబద్ధమైన నిర్వహణ చేపట్టాలని సూచించారు.నిర్మాణాల సమయంలో అనుమతులకు విరుద్ధంగా జరిగే డీవియేషన్లపై కూడా కమిషనర్ తీవ్రంగా స్పందించారు. నిర్మాణం పూర్తయ్యాక చర్యలు తీసుకోవడం కంటే ప్రారంభ దశలోనే అలాంటి ఉల్లంఘనలను గుర్తించి వెంటనే నిలిపివేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.కాలనీలు మరియు ప్రధాన రహదారుల వెంట వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్సులను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆయన సూచించారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే భారీ జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు.తదుపరి కందిగూడలోని ఓయూటి కాలనీ వద్ద నిర్మాణంలో ఉన్న మినీ ఫుట్‌బాల్ స్టేడియాన్ని పరిశీలించిన కమిషనర్, ఈ ప్రాజెక్ట్ యువతకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అదే ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న పార్క్ పనులను కూడా ఆయన పరిశీలించారు. చిన్నారులు మరియు స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకునేలా పార్క్‌ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా పకడ్బందీగా అమలు చేయాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు.కుషాయిగూడలో డీమార్ట్ సమీపంలో నిర్మాణమవుతున్న బాక్స్ డ్రెయిన్ పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. రాబోయే వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలని స్పష్టం చేస్తూ, వాహనదారులు మరియు పాదచారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి

నిరసన కార్యక్రమంలో నినాదాలు చేస్తున్న నేతలు

ధర్నాచౌక్, మార్చి 28, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో, సంస్థలలో కాంట్రాక్టు, ఔట్‌సోరిసనంగ్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు జే.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. శనివారం ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధార్నచౌక్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో గత 25 సంవత్సరాల నుంచి సుమారు రెండు లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్ వంటి విధానాలలో పనిచేస్తున్నారని, వారంతా పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నా సమాన పనికి సమాన వేతనం కానీ, ఇతర సంక్షేమ పథకాలు కానీ అమలుకావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, అక్రమంగా తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, వేతనాల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వీడి, చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షం పని స్థంభింపచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు జే.కృష్ణారెడ్డి, ఎం.పద్మశ్రీ, భూపాల్, జే.కుమారస్వామి, ఎడ్ల రమేష్, లక్ష్మీనారాయణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌పిజి కొరతపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి



కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న ఏఐటియూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ నేతలు

హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: ఆటో ఎల్‌పీజీ కొరతపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని ఏఐటియూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం డిమాండ్ చేశారు. శనివారం ఆటో ఎల్‌పీజీ కొరత తీర్చాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం హిమయత్‌నగర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ ఇంధనం నింపుకోవటానికి గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని, దీనివల్ల ట్రిప్పులు తగ్గి, రోజువారీ సంపాదన తగ్గిపోయి, డ్రైవర్ల కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంధనం కొరత ఇలాగే కొనసాగితే ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, ఆటో ఎల్‌పీజీ కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ నేతలు వి.ఎస్.బోస్, సి.హెచ్.జంగయ్య, ఎస్.అశోక్, లతీఫ్, మురళి, మల్లేష్‌గౌడ్, మల్లికార్జున్, కృష్ణప్రభు, నర్సింహ, ఎం.డి.జాకిర్ తదితరులు పాల్గొన్నారు.

వామ్మో బేకరీ ఫుడ్..

-కల్తీ ఉత్పత్తి కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

హైదరాబాద్, మార్చి 28,ప్రభాతవార్త: కల్తీ బేకరీ ఉత్పత్తుల తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించారు. ఓవ్యక్తిని అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ (గోల్కొండ టీమ్), గుడిమల్కాపూర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లో కేడీ కాలనీ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా, అపరిశుభ్ర వాతావరణంలో నడుస్తున్న అక్రమ బేకరీ తయారీ కేంద్రం గుట్టురట్టు చేశారు. భారీ మొత్తంలో నిల్వ ఉంచిన బేకరీ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు.రూ.12,54,280 విలువైన ముడి పదార్థాలు, యంత్రాలను పోలీసులు సీజ్ చేశారు. తయారు చేసిన బిస్కెట్లు (ఉస్మానియా, కాజు, చాయ్, ఫ్యాన్ బిస్కెట్లు), రస్కులు, బటర్ బన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు అహ్మద్ రజా లైసెన్స్ లేకుండా.. అపరిశుభ్రమైన, ప్రమాదకరమైన వాతావరణంలో తక్కువ నాణ్యత గల ముడి పదార్థాలను ఉపయోగించి ఉస్మానియా బిస్కె ట్లు, రస్కులు, బటర్ బన్ వంటి ఉత్పత్తులను తయారు చేస్తున్నా డు. వీటిని నగరంలోని వివిధ కిరాణా దుకాణాలు, హోటళ్లు, కేఫ్లకు సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతూ అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్, లక్ష్మీగూడప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా,అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో చాలా ప్రమాదకరమైన రసాయనాలను ఉపయోగించి పలు రకాల కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది.రాజేంద్రనగర్ జోన్ పోలీసులు, హెచ్‌ఎఫ్‌ఎస్‌టి బృందం సంయుక్తంగా దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులోకీ తీసుకుని వారి వద్ద నుంచి దాదాపు 3,35,100 విలువ గల కల్తీ ఆహార పదార్థాలు,ముడి సరుకులు స్వాధీనం చేసుకున్నారు.

నగరంలో "ఎర్త్ అవర్"

-రాత్రి 8:30 నుంచి 9:30 వరకు లైట్లు ఆఫ్

హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ఎర్త్ అవర్ 2026 కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ నగరం కూడా ఎర్త్ అవర్ నిర్వహించారు. రాత్రి 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు అవసరం లేని విద్యుత్ దీపాలను స్వచ్చం దంగా ఆఫ్ చేసి పర్యావరణ పరిరక్షణకు కృషిచేశారు. ఈసందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ పచ్చదనం పెంపు, పర్యావరణ హిత కార్యక్రమాల అమలు, నగర స్థిరమైన అభివృద్ధి దిశగా జిహెచ్ఎంసి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వాతావరణ మార్పులకు ప్రతిస్పందించే నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తుందన్నారు.

బెట్టింగ్ ఊబిలో పడొద్దు.. బతుకు ఛిద్రం చేసుకోవద్దు

ఐపీఎల్ బెట్టింగ్‌పై సిపి సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్



హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త
ఐపీఎల్ 2026 సందడి నేటి నుంచే మొదలు కావడంతో.. క్రికెట్ పట్ల మీకున్న అభిమానాన్ని క్రీడా స్ఫూర్తితోనే చాటుకోవాలని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు. కొందరు క్రికెట్ క్రేజ్ ను ఆసరాగా చేసుకుని బెట్టింగ్‌ల వైపు యువతను ప్రోత్సహిస్తున్నారని.. అది ఒక చిన్న ఆటగా మొదలై, చివరకు బతుకులను ఛిద్రం చేస్తోందని హెచ్చరించారు. క్రికెట్ క్రీడను జూదంగా మార్చి అమాయకుల జీవితాలతో ఆడుకునే వారిపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. గతంలో చేపట్టిన ప్రచారానికి ప్రజల నుంచి అద్భుతమైన మద్దతు లభించిందని, తద్వారా కేంద్ర ప్రభుత్వం వందలాది బెట్టింగ్ యాప్‌లను నిషేధించడమే కాకుండా కఠినమైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును కూడా తీసుకువస్తోందని ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఈ వంచన కొత్త రూపం దాల్చిందని, యాప్‌లు పోయినా టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల వేదికగా కొత్త వెబ్‌సైట్లను సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కేవలం ఆన్‌లైన్ మాత్రమే కాకుండా, నివాస గృహాలు, ఫామ్ హౌస్‌లు, ఇతర రహస్య స్థావరాల్లో గుంపులుగా చేరి ఫోన్ల ద్వారా ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. స్థానిక బుకీలు యువతను అప్పుల ఊబిలోకి నెడుతున్నారని, ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడానికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశ చివరికి కన్నీళ్లే మిగిలిస్తుందని, బెట్టింగ్‌లో గెలిచేది కేవలం నిర్వాహకులు మాత్రమేనని, ఆడేవారు సర్వస్వం కోల్పోతారని హెచ్చరించారు.

ఒక్కసారి ఈ వ్యసనానికి బాని సలైతే కుటుంబాలు రోడ్డున పడతాయని, క్రికెట్ ను ఒక క్రీడగా ఆస్వాదించాలి తప్ప జూదంగా మార్చుకోవద్దని హితవు పలికారు. నగరాన్ని, యువతను ఈ బెట్టింగ్ భూతం నుంచి కాపాడుకో వాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా మిమ్మల్ని వేధిస్తున్నా వెంటనే డయల్ 100కు గానీ, హైదరాబాద్ పోలీస్ వాట్సాప్ నంబర్ 94906 16555కు గానీ సమాచారం అందించాలని సీపీ సజ్జనార్ కోరారు.

దేవాలయాల వద్ద పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

దూద్‌బౌలిలో పర్యటిస్తున్న బహదూర్‌పుర డిఎంసి అహ్మద్ షఫీల్లాహ్,

చార్మినార్,మార్చి 28 ప్రభాతవార్త : బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో శనివారం బహదూర్‌పుర డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షఫీల్లాహ్ పర్యటించారు.వచ్చే నెల రెండవ తేదీన జరగనున్న శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా దూద్‌బౌలి శ్రీ గణేష్ దేవాలయం,మహారాజ్‌గంజ్ శ్రీ హనుమాన్ మందిరం, కామాటిపురలోని పాతాళ హనుమాన్ మందిరం,మల్లిఖార్జున స్వామి దేవాలయ,ఫత్తేదర్వాజ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం,కిషన్ బాగ్ కాళభైరవ్ దేవాలయం,చందూలాల్ బారిదరి,మురళీనగర్‌లలోని శ్రీ హనుమాన్ దేవాలయాల వద్ద మట్టి,చెత్త కుప్పలు లేకుండ తగు చర్యలు తీసుకోవాలని బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ బహదూర్‌పుర డిఎంసి అహ్మద్ షఫీల్లాహ్‌ను కోరారు.బహదూర్‌పుర నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలు వద్ద పరిశుభ్రంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటామని డిఎంసి అహ్మద్ షఫీఉల్లాహ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్,శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఎస్‌ఎఫ్ఎ శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీఎం సార్ మీరే దిక్కు

-గతంలో కేటాయించిన స్థలాలే ఇవ్వాలి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జెఎన్‌జేహెచ్‌ఎస్ సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: పేట్ బషీరాబాద్, నిజాంపేట్ స్థలాలనే కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ(జెఎన్‌జేహెచ్‌ఎస్) సభ్యులు విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ సభ్యులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి 16 ఏళ్ల నుంచి తాము పడుతున్న కష్టాలను వివరించారు. హైదరాబాద్‌లో ఉద్యోగ బాధ్యతలు చూస్తున్న జర్నలిస్టులకు నగరానికి సుదూరంగా ఇవ్వడం సరికాదన్నారు. ఇప్పటికే దాదాపు 90 మంది సభ్యులు చనిపోయారని, మరో 200 మందికి పైగా జర్నలిస్టులు వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సభ్యులు వాపోయారు. ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇస్తే... 16 ఏళ్ల సొంతింటి సాకారం కోసం తాము పడుతున్న కష్టాలను వివరిస్తామని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యులు వేడుకున్నారు. అరకొర జీతాలతో నెట్టుకొస్తున్న వెయ్యిమంది జర్నలిస్టులు.సొంతింటి కల నెరవేరుతుందనే ఆశతో ఎన్నో కష్టాలు పడి 16 ఏళ్ల కిందట ఒక్కొక్కరం 2లక్షల చొప్పున కట్టినట్లు సభ్యులు వెల్లడించారు. అందులో 12.33 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు తెలిపారు.

31న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భగవాన్ శ్రీ మహావీర్ జన్మదినోత్సవం

ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న శ్రీ జైన్ సేవా సంఘ్ ప్రతినిధులు

సైఫాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: జైన్ మతంలోని శ్వేతాంబర దిగంబరులకు అత్యంత ముఖ్యమైన పండువలలో ఒకటైన భగవాన్ మహావీరుని 2625 జన్మదినోత్సవాన్ని ఈ నెల 31వ తేదీన హైదరాబాద్ నగరంలో ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీ జైన్ సేవా సంఘ్ మార్గదర్శక మండల్ ఛైర్మన్ యోగేష్‌కుమార్‌సింగి తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాలు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ్ అధ్యక్షుడు ఉమేష్ బాజీరెచ్చ, ప్రతినిధులు కైలాష్ భండారి, వినోద్‌ముఖాన, విమల్ ముథ, సురేష్ సూరాన తదితరులతో కలిసి ఆయన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. మహావీర్ జయంతి అనేది జైనులు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద జైన్ పండువ అని చెప్పారు. 31వ తేదీ ఉదయం 10 గంటలకు నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మహావీర్ జయంతిని అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర మైనార్టీల కమిషన్ సభ్యులు హిమాన్షు బాప్నా తదితరులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా నగరంలో ఊరేగింపు కూడా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముత్తూట్ విద్యాదానం శాశ్వతం : లక్ష్మీనారాయణ

విద్యార్థులతో లక్ష్మీనారాయణ

సైఫాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: గత 8 సంవత్సరాలుగా ముత్తూట్ సంస్థ విద్యార్థులకు ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్‌లను అందజేయడం అభినందనీయమని రిటైర్డ్ ఐపిఎస్ అధికారి లక్ష్మీనారాయణ చెప్పారు. విద్యాదానం శాశ్వతమని విద్యాదానం పొందిన వారు భవిష్యత్తులో ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. హిమాయత్‌నగర్‌లో శనివారం ముత్తూట్ సంస్థ కార్యాలయంలో 30 మంది పేద విద్యార్థులకు 50 లక్షల స్కాలర్‌షిప్‌లు రాష్ట్ర వ్యాప్తంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ, విద్యా ర్థులకు ఆయన గోల్డ్ మెడల్స్, స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జోనల్ హెడ్ బి.సంపత్, మేనేజర్ లక్ష్మీనారాయణమ్మ, రీజినల్ మేనేజర్ బిందు, రవికిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తన్మయుల్ని చేసిన పౌరాణిక పద్యనాటకములు

పౌరాణిక పద్యనాటకాల నటీనటులను సత్కరిస్తున్న గోపాలకృష్ణమూర్తి, వీరేంద్ర, ప్రసాద్ తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 28 ప్రభాతవార్త : ప్రపంచ రంగస్థల దినోత్సవం, శ్రీరామ నవమిలను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, అలకాపురి సాయిమందిరం సౌజన్యంతో శ్రీ చోడేశ్వర నాట్యకళామండలి సమర్పణలో అద్భుతంగా ప్రదర్శింపబడిన శ్రీరామాంజేయ యుద్ధం; శ్రీకృష్ణరాయబా రము పౌరాణిక పద్యనాటకాలు విచ్చేసిక అశేషప్రేక్షకులను తన్మ యుల్ని చేసి ఆధ్యాత్మికమార్గంలో పయనింపజేశాయి. తాండ్ర సుబ్రహ్మణ్యం రచించిన శ్రీరామాంజనేయయుద్ధం పద్య పౌరాణిక నాటకంలో శ్రీరాముడుగా బి.నారాయణస్వామి, ఆంజనేయుడుగా ఎస్.వెంకటేశ్వర్లు, నారదుడుగా ఎం.రామ్మోహనరావులు; తిరుపతి వెంకటకవుల రచనలో రూపొందిన శ్రీకృష్ణరాయబారం పద్య పౌరాణిక నాటకంలో శ్రీకృష్ణుడుగా రామాచారి, దుర్యోధనుడు నాగేశ్వరరావు, కర్ణుడు మల్లాది వెంకటరమణ, వికర్ణ మూర్తి, విదుర వెంకటసుబ్బారావు, ధృతరాష్ట్రుడు నర్సింగ, భీష్మ వెంకటేశ్వర్లు, ద్రోణ రామ్మోహనరావు, అశ్వద్ధామ శ్రీనివాసరావు, గాంధారిగా సావిత్రిలు తమ తమ పాత్రల్లో అద్భుతంగా నటించి మెప్పించి ఆహుతుల, అతిథుల ప్రశంసలందుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ అతిథులు పొత్తూరి గోపాలకృష్ణమూర్తి, బి.టి.ప్రసాద్, వి.వీరేంద్ర తదితరులు రెండు నాటకాలల్లోని నటీనటులను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు.

ఆత్మగౌరవ భవనాలను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి : మాజీ డిజిపి పూర్ణచందర్‌రావు

సమావేశంలో మాజీడిజిపి పూర్ణచందర్‌రావు, గుండ్లపల్లి శ్రీనుముదిరాజ్, విఠల్, కుండెవెంకటేష్ కురుమ తదితరులు

హైదరాబాద్, మార్చి 28,ప్రభాతవార్త: బిసిలు అవగాహణతో ముందువచ్చి రాజ్యాధికారం చేపట్టాలని మాజీ డిజిపి పిలుపునిచ్చారు. అల్పసంఖ్యాక కులాల వ్యక్తులు రాజకీయాలను శాసిస్తుంటే అత్యధిక జనాభ ఉన్న బీసీలు పాలితులుగా కొనసాగడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీల ఆత్మగౌరవ పోరాట సమితి అధ్వర్యంలో శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగా ముదిరాజ్ జేఏసీ కన్వీనర్ గుండ్ల పల్లి శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. దీనికి పూర్ణచందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిసి కులాలన్నింటికి ఒకే ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రభుత్వమే కులసంఘాల ఆత్మగౌరవ భవనాలు కట్టించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో పదవులు పొందేందుకే అల్పసంఖ్యాక కులాల నాయకులు అధిక జనాబా కలిగిన బిసిలకు ఆత్మగౌరవ భవనాలు ఇచ్చారన్న విషయాన్ని విస్మరించారాదన్నారు. ఒకే కులంలో రెండేసి వర్గాలను ఏర్పాటు చేసి తమలో తమకే గొడవలు సృష్టించే విధంగా పావులుకదిపి వారు మాత్రం అధికారం చేపడుతున్నారని ఆరోపించారు. బిసిలు ఐక్యమత్యంతో ముందుకు వచ్చి రాజ్యాధికారం చేపట్టాలని సూచించారు. ఎంబీసీ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని బీసీ కులాలకు ఒకే ట్రస్టుగా ఏర్పాటు చేసి ఆత్మగౌరవ భవనాలను ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విఠల్ మాట్లాడుతూ బీసీలు కులానికి ఒకరులాగా కాకుండా ఐఖ్యపోరాటాల ద్వారానే తమ లక్ష్యాలు సాదించుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికను అమలు చేసి ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రముఖ న్యాయవాది అలేఖ్య రాథోడ్ మాట్లాడుతూ పాలకులు ఎస్సీ,ఎస్టీలను విడదీసి పబ్బంగడుపుకున్నట్లే బీసీలను సైతం విడదీశారన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీలు సమైఖ్యంగా ఉద్యమించి అగ్రకుల పెత్తందారుల నుండి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశంలో కురుమ జేఏసీ నేత కుండె వెంకటేష్ కురుమ, లక్ష్మీనారాయణ ముదిరాజ్, శివ ముదిరాజ్, రఘునాథ్, అల్లాదుర్గం సురేష్ ముదిరాజ్, జస్వంత్ నాయి, కుమ్మరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పురాతన జ్ఞానంతోనే సమర్థవంతమైన నాయకత్వం : ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్

నవ నలందా మహావిహార్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్ ను సత్కరిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల సీఈఓ ప్రొఫెసర్ లింబాద్రి

చిక్కడపల్లి మార్చి 28 (ప్రభాతవార్త) : నేటి తరం నాయకులు పురాతన భారతీయ తత్వశాస్త్రం నుంచి స్ఫూర్తి పొంది, శాంతియుత మార్గంలో పయనించాలని నవ నలందా మహావిహార్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్ పిలుపునిచ్చారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాశాల ఆధ్వర్యంలో "భవిష్యత్ నేతృత్వాన్ని పెం పొందించడం" అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్ మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధం వంటి ఘర్షణల వల్ల కలిగిన నష్టాలను వివరిస్తూ, వర్తమాన ప్రపంచానికి శాంతి ఎంతో అవసరమని ప్రొఫెసర్ సింగ్ పేర్కొన్నారు. మహావీరుడు, బుద్ధుడు మరియు ఉపనిషత్తుల బోధనలను ఉటంకిస్తూ.. ధైర్యం, దాతృత్వం, స్థిరమైన శాంతికి కట్టుబడి ఉండటమే నిజమైన నాయకత్వ లక్షణాలని వివరించారు. విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం, మన్మోహన్ సింగ్ వంటి మహానుభావుల దూరదృష్టిని, వారి నాయకత్వ పటిమను ఈ సందర్భంగా ప్రస్తావించారు. వివిధ సంస్థల నుంచి హాజరైన సీఈవోలు, డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్ల అడిగిన సందేహాలకు ప్రొఫెసర్ సింగ్ విశ్లేషణాత్మక సమాధానా లిచ్చారు. భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాశాల చూపుతున్న చొరవను పలు వురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యా సంస్థల

అంబేద్కర్ వర్సిటీ విద్యార్థులకు ఉద్యోగ, నైపుణ్య కోర్సులపై అవగాహన

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి కోర్సులు-నైపుణ్యాలపై ఆదివారం అన్ని అధ్యయన కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు కార్పోరేట్ సంస్థలలో ఉద్యోగాలు పొందడానికి అవసరమైన నైపుణ్యం అందివ్వడానికి టీసీఎస్ అయాన్, వీ హబ్, ఆర్ఎస్‌ఇటిఐ, ఎస్ఆర్‌టీఆర్ఐ తదితర సంస్థలతో ప్రత్యేక కోర్సులు ప్రారంభించినట్లు తెలిపారు. డిగ్రీతో పాటు వీటిని అదనంగా ఎంచుకోవాలని, వాటికి సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. టీసీఎస్ అయాన్ వారితో పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలు, కంప్యూటర్ స్కిల్స్, ఇంగ్లీషు భాషా నైపుణ్యాలు, ఐటీ నైపుణ్యాలు (బీఏ, బీకాం, బీఎస్సీ) మెదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థలకు అవకాశం ఉందన్నారు. అదేవిధంగా రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ తో ప్రాథమిక కంప్యూటర్ నైపుణ్యాలు, మొబైల్ మరమ్మత్తు, సౌరశక్తి, సీసీ కెమెరాల మేనేజ్మెంట్ తదితర కోర్సులు, మహిళల కోసం బ్యూటీషియన్ కోర్సులు, ఎంబ్రాయిడరీ కోర్సులు ఉన్నాయన్నారు. వీ హబ్ సహకారంతో విద్యార్థినులను మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు జంట నగరాలతో పాటు అన్ని అధ్యయన కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని, విద్యార్థులు అవగాహన కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌లో, లేదా సమీపంలోని అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించాలని, లేదా 040 23680333/555లో సంప్రదించాలని సూచించారు.

జివిఎన్ రాజుకు కళారత్న పురస్కారం.. త్యాగరాయ గానసభలో ఘన సన్మానం

జి.వి.ఎన్. రాజు ను సత్కరిస్తున్న మాజీ న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వరరావు

చిక్కడపల్లి మార్చి 28 (ప్రభాతవార్త) : మిమిక్రీ , వెంట్రిలాక్విజం రంగాల్లో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన సీనియర్ కళాకారుడు, మిమిక్రీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.వి.ఎన్. రాజుకు అరుదైన గౌరవం దక్కింది. ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రతిష్టాత్మక ఖికళారత్నఖి పురస్కారాన్ని అందుకున్న ఆయనను శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఘనంగా సత్కరించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సభలో జి.వి.ఎన్. రాజు కళా ప్రస్థానాన్ని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా నిరంతరాయంగా కళా సేవలో తరిస్తున్న రాజుకు ఈ అవార్డు దక్కడం సముచితమని పేర్కొన్నారు. ఖివందే భారత్ఖి చిత్ర దర్శకులు మల్లం రమేష్ మాట్లాడుతూ, కళాకారులకు జి.వి.ఎన్. రాజు ఒక స్ఫూర్తి ప్రదాత అని ప్రశంసించారు. గత 40 ఏళ్లుగా మిమిక్రీ, వెంట్రిలాక్విజం ప్రక్రియల్లో విశేష కృషి చేస్తున్న రాజు, దేశవిదేశాల్లో దాదాపు 6 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చి తెలుగు కళా వైభవాన్ని చాటారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సి.సి.ఆర్.టి లో అతిథి అధ్యాపకులుగా పనిచేస్తూ వేలాది మంది ఉపాధ్యాయులకు పప్పెట్రీ కోర్సులో శిక్షణనివ్వడం ఆయన బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనం. తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా మరియు వ్యక్తిగతంగా ఎంతో మందికి శిక్షణనిస్తూ, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా కూడా సేవలందిస్తున్నారు.మిమిక్రీ దిగ్గజం పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ సతీమణి నేరెళ్ళ శోభమ్మ ఒక ప్రకటనలో రాజును ప్రత్యేకంగా అభినందించారు. తన భర్త అడుగుజాడల్లో నడుస్తూ మిమిక్రీ రంగాన్ని ముందుకు తీసుకెళ్తున్న రాజుకు ఈ పురస్కారం రావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సాంస్కృతిక ప్రముఖులు, కళాకారులు పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు.

చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకండి : డీఎంసీ జ్యోతి

బౌద్ధనగర్ అండర్ పాస్‌వద్ద చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

సికింద్రాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: ఖాలీ వాటర్ బాటిల్స్, ఇతర పనికి రాని వస్తువులను ఫ్లైఓవర్‌లపై పడేయొద్దని జీహెచ్ఎంసీ తార్నాక సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎంఎస్ఆర్ జ్యోతి కోరారు. వాహనదారులు, పాదచారులు ప్లాస్టిక్ వస్తువులు, ఇతర వస్తువులను రోడ్డు ఒవర్ బ్రిడ్జిలపై వేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. శనివారం సర్కిల్ పరిధిలోని ఫ్లైఓబర్‌లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్ పాస్‌ల వద్ద ఉన్న చెత్తచెదారం డీఎంసీ ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ పనికి రాని వస్తువులను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల పరిసరాలు పాడవడమే కాకుండా ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నాగమణి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో కోటి రామ నామాల రికార్డు

చిక్కడపల్లి మార్చి 28 (ప్రభాతవార్త) : ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో శ్రీరామ నవమి కల్యాణ మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఏఎస్ బి ఎల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ వేడుకకు నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేడుక లో భాగంగా ప్రముఖ నేపథ్య గాయని సునీత తన మధుర గానంతో భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు.అనంతరం ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు,రామాయణ ఘట్టాల నాటక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఒక కోటికి పైగా రామ నామాలను లిఖించి, ఒక అద్భుతమైన రికార్డు సృష్టించే దిశగా భక్తులు ఉత్సా హంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

సాహితీలోకంలో కమలాకర భారతి కృషి అజరామరం

పురస్కారాల స్వీకర్తలతో జయరాములు, ఉదయవర్లు, వెంకటదాసు, కమలాకరశర్మ, కృష్ణక్క, భారతి తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 28 ప్రభాతవార్త : కమలాకర ఛారిటబుల్ ట్రస్టు, కమలాకర లలితకళా భారతి సాహిత్య, సామాజిక సాంస్కృతిక, ఆధ్యాత్మిక సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కమలాకర భారతి కమలాకర్ సాహితీలోకంలో చేస్తున్న కృషి అజరామరం అద్భుతమని ప్రముఖులన్నారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో జరిగిన నెలనెలా సాహిత్య పరిమళాలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ అతిథులు డా. బ్రాహ్మణపల్లి జయరాములు, టి.ఉదయవర్లు, ఆచార్య సాగి కమలాకరశర్మ, డా. కె.వి. కృష్ణకుమారి, పెద్దూరి వెంకటదాసు, భారతి తదితరులు ప్రముఖ ప్రవచకర్త బ్రహ్మశ్రీ మల్లాది వెంకట రామనాథశర్మ, ఘనపాటి సందుగుల రాఘ వచార్యులు, సమాజసేవకుడు ఎ.యాదగిరిలను ఘనంగా సత్కరించి శ్రీపరాభవనామ సంవత్సర ఉగాది పురస్కారాలను ప్రదానంచేసి శుభాభినం దనలు తెలిపారు. సభకుముందు ప్రముఖ కవులు, కవయిత్రులు శైలజామిత్ర, డా. జల్లి విద్యాధరరావు, మౌనశ్రీమాలిక్, రఘువీర్‌ప్రతాప్, డా. చీదెళ్ల సీతాలక్ష్మి, రాధాకుసుమ, భానుప్రకాష్, రోహిణి, దశరాధరామయ్య, మహేశ్వరి, శశిబాల, అన్నపూర్ణ, స్వామతి శ్రీపాద తదితరుల ఉగాది, శ్రీరామనవమి కవిసమ్మేళనం ఎంతో ఆసక్తికరంగా జరిగి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

సిఎం సభకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

సిఎంకు పుష్పగుచ్ఛాలిచ్చి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి.

నార్సింగి, మార్చి 28 ప్రభాతవార్త : మూసీ ప్రాజెక్టులో భాగంగా శనివారం మంచిరేవులలో సీఏం రేవంత్‌రెడ్డి ఓంకారేశ్వరాలయంకు భూమిపూజ చేశారు. ఈ వేడుకకు గండిపేట మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరళి వెళ్లారు. 1400.ఏళ్ల చరిత్ర కలిగిన మచిలేశ్వరాలయంను 8.ఎకరాల్లో రూ.700.కోట్లతో పునర్ నిర్మించే పనులను వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సీఏం శంఖుస్థాపన చేశారు. ఇంత భారీ ప్రాజెక్టు మంచిరేవులలోని చారిత్రక మచిలేశ్వరాలయంలో జరుగడం మాకు సంతోషంను కలిగిస్తుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ ఆలయం నిర్మాణం పూర్తి అయితే ఈ ప్రాంతం ఆధ్యాత్మిక కేంద్రంగా పరిఢవిల్లుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డిలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుక విజయవంతంగా పూర్తి అయ్యేందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు క్యాతం అశోక్ యాదవ్, లంకల పాపిరెడ్డి, మేకల ప్రవీణ్ యాదవ్ తదితరులు మూడు రోజులుగా కృషి చేశారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, సహకార సంఘం చైర్మన్ రాందాస్, సీనియర్ నేతలు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, కొండకళ్ల రామ కృష్ణారెడ్డి, జి.వెంకటేష్ యాదవ్, రామేశ్వరం నర్సిహ్మా, పి. కృష్ణారెడ్డి, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ సాగర్‌గౌడ్, నాయకులు నవీన్, ఉషారాణి, అమరేందర్‌రెడ్డి, సురేష్‌గౌడ్, ఓంప్రకాశ్‌రెడ్డి, పత్తి శ్రీకాంత్, క్యాతం పాపయ్య యాదవ్, వినోద్, రాము, పొన్న రమేష్, తలారి ప్రేమ్, బి.శ్రీనివాస్ తదితరులు సీఏం సభకు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

ప్రోటోకాల్ పాటించలేదని పోలీసులతో వాగ్వాదం

- బిసిలు, దళితులను అవమానించారన్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్

నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డితో వాగ్వాదం చేస్తున్న రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్.

నార్సింగి, మార్చి 28 ప్రభాతవార్త : గండిపేట మండలం మంచిరేవుల వద్ద శనివారం జరిగిన ఓంకారేశ్వర ఆలయ భూమిపూజ కార్యక్రమంలో పోలీసు అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని, బిసి, దళిత జాతికి చెందిన నాయకులను అవమానించారని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమ నిర్వాహకులు, నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డితో జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రోటోకాల్ విషయంపై వాగ్వాదం చేశారు. పోలీసులు, పలువురు కాంగ్రెస్ నాయకుల తీరుతో బిసి, దళిత నాయకులమంతా తీవ్రంగా బాధపడ్డామన్నారు. ఓవైపు సీఏం రేవంత్‌రెడ్డి సబ్బండ వర్గాల సంక్షేమాభివృద్ధికి పెద్దపీట వేస్తూ, బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ నాయకులను రాజకీయంలో ఎదుగాలని ప్రోత్సహిస్తుంటే పోలీసులు అత్యుత్సాహంతో మమ్మల్ని అవమానించారని జ్ఞానేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మన్‌గా ఉన్న నాకు ఇతర దళిత నేతలకు కనీసం సీఏంను కలిసే అవకాశం ఇవ్వలేదని, సభా వేదికపైకి వెళ్లేందుకు అనుమతివ్వకుండా సాధారణ గ్యాలరీలో కూర్చోబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పోలీసు అధికారుల తీరును సీఏం రేవంత్‌రెడ్డి దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. దశాబ్దాల కాలంగా మేమంతా కాంగ్రెస్ జెండాలు మోస్తూ, ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల చేత ఓట్లు వేయిస్తేనే కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిందని, అలాంటి మమ్మల్ని మా పార్టీ అధికాకంలో ఉండగా, మా సీఏం కార్యక్రమంలోనే అవమానించడం చాలా బాధాకరంగా ఉందని జ్ఞానేశ్వర్ వాపోయారు. మూడు రోజులుగా సీఏం సభను విజయవంతం చేయాలని తామంతా కష్టపడ్డ మమ్మల్ని సభా వేదికపైకి వెళ్లకుండా అడ్డుకొని అవమానించారని మాజీ వైస్ ఎంపిపి పాపిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామంలోని ప్రజలు రాకపోతే సీఏం సభలో కుర్చీలన్నీ ఖాళీగా కనిపించేవని, కష్టపడ్డ వారికి గుర్తింపు దక్కకుండా పోలీసులు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి స్పందిస్తూ ప్రోటోకాల్ విషయంలో కొంత గందరగోళం జరిగిందని, సీనియర్లను సభా వేదికపైకి అనుమతించాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచన చేసినా స్పందించలేదని బాధను వ్యక్తం చేశారు.

బంజారాహిల్స్‌లో నటి నమ్రతా, శిరోద్కర్ సందడి

కార్యక్రమంలో పాల్గొన్న నటి నమ్రతా శిరోద్కర్, శ్రీదేవి చౌదరి తదితరులు.

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: సినీనటి నమ్రతా శిరోద్కర్ శనివారం జూబ్లీహిల్స్‌లో సందడి చేశారు. బంజారాహిల్స్‌లో క్రియేటివ్ డైరెక్టర్ సాన్యా ధీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'దివాని' స్టోర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముక నటి, నిర్మాత శ్రీదేవి చౌదరి, కంటెంట్ క్రియేటర్, ఇన్ఫ్లుయన్సర్ దివ్య బొప్పన, ప్రముక సోషలైట్ 'మెఘా' సుధారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నమ్రతా శిరోద్కర్ మాట్లాడుతూ నవాబుల వారసత్వం నుంచి ప్రేరణ పొందిన దుస్తులు ఇక్కడ ఎంతో ఆకర్షణీయంగా ఉన్నట్లు తెలిపారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నయ్య

జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ కమిటీకి సన్మానం

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: మల్కాజ్‌గిరి జిల్లా కోర్టులో న్యాయవాదుల సమస్యలతో పాటు కోర్టుల భవన సముదాయం, జూనియర్ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. రత్నయ్య తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన కమిటీకి అడ్వకేట్ అజయ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు ప్రసన్నకుమారి, ప్రధాన కార్యదర్శి ఎస్. దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రత్నయ్య మాట్లాడుతూ ప్రజలకు లీగల్ సమస్యలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం. హరికృష్ణ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరి బీఎన్. పవన్‌కుమార్‌తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

సంఘ సేవకులు ఠాకూర్ జగత్ సింగ్‌కు నివాళులు



జగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ముత్యాల భాస్కర్ తదితరులు.

కార్వాన్,మార్చి 28 (ప్రభాతవార్త) ప్రముఖ సంఘ సేవకులు, వ్యాపారవేత్త, కార్వాన్ మహంకాళి ఆలయ ఛైర్మెన్ దివంగత ఠాకూర్ జగత్ సింగ్ జయంతి వేడుకలు అయన కుమారులు లఖన్ సింగ్,సంజయ్ సింగ్ లు భక్తి శ్రద్ధలతో అయన చిత్రపటానికి పులా మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి,నివాళులు అర్పించి,పేదలకు మహా అన్న దానం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్వాన్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ముత్యాల భాస్కర్ పాల్గొని అయన చిత్రపటానికి పుల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా వారు మాట్లాడు తూ..ఆయనకు అండగా నిలబడిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకునేవాడని,తన దగ్గర ఉండి అన్ని విధాలుగా లబ్ధి పొందిన వారు ఆయనను స్మరించుకొంటారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘసేవకులు నామని రాజు,దిలీప్ పాల్గొన్నారు.

వీరమనోహర్‌కు రసరంజని యువపురస్కారంతో సత్కరిస్తున్న కొండలరావు, రమణాచారి, మూర్తి, సాయిమాధవ్, జయదేవ, సంస్థ కార్యవర్గ సభ్యులు

ప్రేమించిన యువకుడితో 14 ఏళ్ల బాలిక అదృశ్యం

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: ప్రేమించిన యువకుడితో 14 ఏళ్ల బాలిక అదృశ్యమైన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బోరబండ ప్రాంతానికి చెందిన ఒక బాలిక(14) జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 25లోని ఓ ఇంట్లో కేర్ టేకర్‌గా పని చేస్తున్నది. కొంతకాలంగా అంజు (25) అనే యువకుడి ఆ బాలికతో పరిచయం పెంచుకొన్నాడు. ఈ క్రమంలోనే శనివారం తెల్లవారుజామున పనిచేస్తున్న ఇంటి యజమానురాలి కళ్ళు కప్పి గోడ దూకి వెళ్లింది. బాలిక కనిపించకపోవడంతో యజమానురాలు బాలిక తల్లికి సమాచారం ఇవ్వగా అంజుపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం విక్రయించిన ముగ్గురిపై కేసు నమోదు

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: శ్రీరామనవమి సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన డ్రై డేను ఉల్లంఘిస్తూ జూబ్లీహిల్స్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గురుబ్రహ్మనగర్ ప్రాంతంలో నిర్వహించిన వేర్వేరు తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులు పోలీసులకు చిక్కారు. మొదటి ఘటనలో లక్ష్మణ్ కిరాణా షాప్‌లో పాత్లవత్ లక్ష్మణ్ (38) అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకుని 9.72 లీటర్ల మద్యం సీజ్ చేశారు. మరో దాడిలో పత్లావత్ రవి నాయక్ (39), అంఘోత్ కృష్ణ(41)లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 124 మద్యం బాటిళ్లు (22.32 లీటర్లు) స్వాధీనం చేసుకున్నారు. సమీప వైన్ షాపుల నుంచి మద్యం తెచ్చి, లేబుళ్లు తొలగించి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం 32 లీటర్లకు పైగా మద్యం పట్టుబడినట్లు తెలిపారు. ఈ ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యువకుడు ఆత్మహత్య..కుళ్లిపోయిన మృతదేహం

అత్తాపూర్ మార్చి28,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ కళాశాలోని నిర్మానుష్య ప్రాంతంలో గుర్తు తెలియని యువకుడు చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన కలకలం రేపింది.స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని వివరాలు సేకరించారు.మృతుడు వయస్సు 40 సంవత్సరాలు ఉంటుందని ఆత్మహత్యకు పాల్పడి చాలా రోజుల అయ్యిందని మృతదేహం కుళ్లిపోయిన ఉందని పేర్కొన్నారు. మృతుడి గుర్తింపు ఇంకా తెలియాల్సి ఉంది.ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి, ఇది ఆత్మహత్యా లేదా అనుమానాస్పద మరణమా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

గుండెపోటుతో ట్రైనీ శాస్త్రవేత్త మృతి

అత్తాపూర్ మార్చి28,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నార్మ్‌లో విషాదం చోటుచేసుకుంది. గుండెపోటుతో సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయ్ మృతి చెందాడు. బీహార్ నుండి హైదరాబాద వచ్చిన అనిల్ కుమార్ నార్మ్ లో ట్రైనింగ్ పొందుతున్నాడు.శుక్రవారం రాత్రి అనిల్ కుమార్ భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు.దీంతో వెంటనే ఆస్పత్రికి తరలించిన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవికరించారు.అయింతే గత ఆదివారం భోజనం చేస్తూ గుండె పోటు తో దామోదర్ రెడ్డి అనే సైన్సిస్ట్ మృతి చెందాడని అది మరిచిపోకనముందే మరో ఘటన జరగడంతో ఉద్యోగులు విషాదంలో మునిగిపోయారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: అంబర్‌పేట్ నియోజకవర్గంలోని గోల్నాక డివిజన్, ఖాద్రి బాగ్ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. శనివారం స్థానిక పనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సాదాసీదాగా కంటోన్మెంట్ బోర్డు పాలకమండలి సమావేశం

కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్, బ్రిగేడియర్ రాజీవ్, రాజీవ్, సిఈఓ అరవింద్, బోర్డు మెంబర్ నర్మధ

కంటోన్మెంట్, మార్చి 28 ప్రభాతవార్త: వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు నూతన బోర్‌వెల్స్‌ను ఏర్పాటు చేయాలని, పాత బోర్‌వెల్స్‌ను రిపేర్ చేయించాలని కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి తీర్మానించింది. శనివారం కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ రాజీవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, సిఈఓ అరవింద్ కుమార్ ద్వివేది, బోర్డు మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్‌లు సమావేశంలో పాల్గొని పలు అంశాలు, ఎజెండాలపై చర్చించి తీర్మానించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంలో ఇండ్ల స్థలాలు కోల్పోతున్న బాధితులకు మెరుగైన నష్టపరిహారం అందించాలని, రామన్నకుంట చెరువు అభివృద్ధికి ఎన్ఓసీ ఇవ్వాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ బ్రిగేడియర్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్‌లు ఆనీ, దేవేందర్, రాజ్‌కుమార్, ఛీఫ్ఇంజనీర్ ఉమా శంకర్ పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దటమే లక్ష్యం

మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న అధ్యక్షులు డాక్టర్ ఎస్వీ ప్రసాద్.

యూసుఫ్‌గూడ మార్చి 28 ప్రభాతవార్త : మోతీనగర్ ప్రాంతాన్ని ఆదర్శ వంతంగా అభివృద్ధిలో తీర్చి దిద్దేందుకు కోఆపరేటివ్ సొసైటీ అన్ని విధాల కృషి చేస్తుందని సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎస్వీ ప్రసాద్ అన్నారు. శనివారం మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యాలయంలో కాలనీ వాసులతో కలిసి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ముఖ్యంగా కాలనీలకు సంబంధించిన పలు అంశాలను చర్చించారు. సొసైటీ తరపున ఇప్పటి వరకు చేపట్టిన పలు అభివృద్ధి పనులను పెండింగ్‌లో ఉన్న పనులను వివరించారు. ముఖ్యంగా కాలనీలో పారిశుధ్య సమస్య ఉందని ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురయ్యాయని ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా ఉందన్నారు. వీధి దీపాలు వెలగడం లేదని స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు కోసం కాలనీవాసులు విన్నవించుకున్నారని వీటన్నింటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తిస్థాయిలో పరిష్కారం అయ్యేలా కమిటీ ప్రయత్నిస్తుందని తెలిపారు. అదేవిధంగా సొసైటీ బైలాస్‌లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు పి.సుధారాణి, కార్యదర్శి బి.సీతారామయ్య, కోశాధికారి పీఏఎస్ మూర్తి సభ్యులు రమేష్ అయ్యంగార్, కె.శ్రీనివాస్‌రావు, ఎన్ అంజిరెడ్డి, తులసీదాస్, రుక్మిణి పాల్గొన్నారు.

కంటోన్మెంట్ ప్రజల అస్థిత్వాన్ని దెబ్బతీసే విధంగా ప్రయత్నిస్తే సహించేది లేదు : మన్నెక్రిషాంక్

విలేకర్ల సమావేశంలో ప్రసంగిస్తున్న బిఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్, మార్చి 28 ప్రభాతవార్త: ఎంతో చరిత్ర కలిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ అస్థిత్వాన్ని దెబ్బతీసే విధంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎం.ఎం.సీలో కలుపుతామంటూ మంత్రి శ్రీధర్ బాబు నిండు అసెంబ్లీలో ప్రకటనలు చేయడంతో కంటోన్మెంట్ ప్రజలను మోసం చేయడమేనని బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్, అధికార ప్రతినిధి మన్నె క్రిషాంక్ తెలిపారు. శనివారం పికెట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు ప్రజలు ఏమి పాపం చేశారని, మల్కాజిగిరి మున్సిపాల్టీలో కలిపారన్నారు. నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ డ్రామాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాలను గ్రేటర్‌లో విలీనం చేయాలని 1.50 లక్షల సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని డ్రామాలు చేయడం తప్పా ప్రభుత్వంపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంటోన్మెంట్ ప్రజలను ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు మెంబర్ పి.శ్యామ్, బిఆర్ఎస్ నేతలు ఏ.ఎల్. ఆనంద్, యాసీన్, మోని, శత్రు, బత్తుల నారాయణ, గంగారామ్, నల్ల రాజు, అనీస్, సనాది శ్రీను పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎం.ఎస్.సందీప్ సాయి

కార్వాన్, మార్చి28 (ప్రభాతవార్త) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎం.ఎస్.సందీప్ నియమితులైనారు. ఈ సందర్భముగా ఎం.ఎస్.సందీప్ సాయి మాట్లాడుతూ..తనను అధికారప్రతినిధిగా నియమించి నందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడానికి కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. పార్టీ తన పట్ల విశ్వాసం ఉంచి ఈబాధ్యతలను అప్పగించి నందుకు గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజాసమస్యలపై పార్టీ తరఫున గట్టిగా స్పందిస్తానని, బీజేపీని బలోపేతం చేయడానికి కృషి చేస్తూ, పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తనవంతు పాత్రను సమర్థంగానిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.

సమస్యలు పరిష్కరించకపోతే మార్కెట్ కార్మికులతో ధర్నా నిర్వహిస్తాం : ఎంపి ఈటల

బోయిన్‌పల్లి మార్కెట్‌లో చెత్తను తొలగించాలని ధర్నా చేస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 28 ప్రభాతవార్త: దేశంలో అతి పెద్ద కూరగాలయ మార్కెట్‌గా అవతరించిన బోయిన్‌పల్లి మార్కెట్‌లో పేరుకుపోయిన చెత్తా, కుల్లిపోయిన కూరగాయలు, మురుగునీటి వ్యవస్థను పట్టించుకోకపోవడం, టాయిలెట్స్, రోడ్లు అస్తవ్యస్థంగా ఉన్నాయి. వాటిని పరిష్కరించడంలో సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం సరైంది కాదని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. శనివారం బోయిన్‌పల్లి మార్కెట్‌లో గత కొన్ని నెలల నుంచి పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడంతో రైతులు, హమాలీలు, మార్కెట్ సిబ్బంది నిర్వహించిన ధర్నాలో వారికి సంపూర్ణ మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయిన్‌పల్లి మార్కెట్ నుంచి సంవత్సరానికి 15 కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న మార్కెట్‌లో మౌళిక సదుపాయాలు మెరుగుపర్చకపోవడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తా, దుర్గంధపూరితమైన మురుగునీరు, కుల్లిన కూరగాయలతో దుర్వాశన వ్యాప్తించి ప్రజలు రోగాల బారిన పడుతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రులకు, మార్కెట్ కమీషనర్‌కు విజ్ఞప్తి చేసినసమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని బోయిన్‌పల్లి మార్కెట్ యార్డును క్లీన్ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ దేవుడు, కార్యదర్శి వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు బానుక మల్లికార్జున్, తిరుపతి, మార్కెట్ అసోసియేషన్ నేత సోమ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవ సేవే మాధవసేవ : పారిశ్రామికవేత్త చంద్రకాంత్ అగర్వాల్

మహిళాదక్షత సమితి ఆద్వర్యంలో 9వ బీఎస్సీ నర్సింగ్‌బ్యాచ్‌ను ప్రారంభించిన పారిశ్రామికవేత్త చంద్రకాంత్ అగర్వాల్ తదితరులు

శేరిలింగంపల్లి, మార్చి 28 ప్రభాతవార్త అంకితభావం, ఓర్పు, కరుణా, వత్సల్యంతో మనిషికి చేసే సేవే మాధవ సేవయని ప్రముఖ పారిశ్రామిక వేత్త చంద్రకాంత్ అగర్వాల్ అన్నారు. మహిళా దక్షత సమితి బీఎస్సీ నర్సింగ్ 9వ బ్యాచ్ విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య సేవల వంటి గొప్ప వృత్తిలోనికి అడుగు పెడుతున్న వారికి ముఖ్యమైన సలహాలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త చంద్రకాంత్ అగర్వాల్, టపాడియా డయాగ్నస్టిక్స్ సెంటర్ కన్సల్టెంట్ డాక్టర్ కే. గాయత్రి, హిందీ మహావిద్యాలయ ప్రిన్సిపల్ డాక్టర్ బాల కుమార్, నిమ్స్ సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ హెచ్.స్వర్ణలత, నిమ్స్ నర్సింగ్ ఆఫీసర్ ఇందిరమ్మలు మాట్లాడుతూ.. నర్సింగ్ వృత్తి మన ఆరోగ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన స్థంబాలలో ఒకటన్నారు. వేగంగా మారుతున్న ప్రపంచంలో నర్సుల పాత్ర మరింత ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. నర్సుల కరుణ, అంకితభావం, నిస్వార్థసేవ రోగులను మాత్రమే కాదు, వారి కుటుంబాలకు, సమాజానికి ఆశ, బలాన్ని అందిస్తాయన్నారు. ప్రతి నర్సింగ్ విద్యార్థి విలువలను పాటిస్తూ సమాజానికి నిబద్దతతో, అనుభూతితో సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. మహిళా దక్షత సమితి విద్యా సంస్థల అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ మాట్లాడుతూ.. మహిళా దక్షత సమితిని ప్రొత్సహిస్తూ, ముందుకు తీసుకువెళుతున్న వదాన్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎందరికో విద్యార్థులకు నర్సింగ్ కోర్సులు నేర్పించేందుకు సహకరించిన వారికి ఈ సందర్భంగా సత్కరించారు. బన్సీలాల్ మలాని కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ హెచ్ సుశీల ఫ్లోరెన్స్ నైటెంగిల్ వారసత్వాన్ని వివరించారు. ఆమె చేసిన సేవలు, నర్సింగ్ వృత్తికి ప్రేరణగా నిలిచిన విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు

సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న దృశ్యం

నిజాంపేట్, మార్చి 28, ప్రభాతవార్త నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్ట్ కాలనీ శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగ శ్రీరామ నవమి పర్వదినం వేడుకలు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, కొలను రాజశేఖర్ రెడ్డిలు విచ్చేసి స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కళ్యాణమండపంలో జర్నలిస్ట్ కాలనీ ఫౌండర్ ఆస్కాన్ మారుతి సాగర్ మాధవి దంపతులు, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కాలనీ ఉపాధ్యక్షుడు ముక్క దేవేందర్ అనురాధ గుప్త దంపతులు, గోవిందరావు, మల్లికార్జున్, దంపతులు స్వామివారి కళ్యాణం పూజలు నిర్వహించారు. భక్తులు అన్నదానానికి, వస్తు ధన రూపేనా అందించిన వారు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్, కొలను మీనా సునీల్ రెడ్డి, ఆస్కాన్ మారుతి సాగర్ మాధవి, కూన భరత్ గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, ముక్కర్ల లాలయ్య, కొలను జనార్దన్ రెడ్డి, తలారి వీరేష్ ముదిరాజ్, రవికుమార్, దాల్ నాయుడు, ముక్క దేవేందర్ గుప్తా, మిశ్రా, సురేష్, జీవన్ రోషన్, కొండ వెంకటేష్ తమ వంతు సహాయ సహకారాలు అందజేశారు. దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు భవ్య టీవీఎంబి, సత్యనారాయణ, కృష్ణారావు, రమేష్, రాము, మహేష్, బంటి, కాలనీలా నాయకులు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బల్కంపేట్ ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

సంజీవరెడ్డి నగర్, మార్చి 28, ప్రభాతవార్త: శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం, బల్కంపేట్ అమ్మవారి ఆలయం ఎదురు ప్రాంగణంలో ప్రతి నెల చివరి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముత్యాల కృష్ణ, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో దాత నెల్లూరు నారాయణ సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టి సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమీర్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం. హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భక్తులకు సేవ చేయడం ఎంతో పుణ్యకార్యమని తెలిపారు. కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వనం శ్రీనివాస్, రంగా రణధీర్ గౌడ్, పోతురాజు కుమార్, మహేష్ యాదవ్, ఎర్రోళ్ల మోహన్, కాసాని ప్రదీప్ గౌడ్, ముత్యాల నిఖిల్, నరసింహ, సునీల్ పాల్గొన్నారు.

నేడే పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు.

యూసుఫ్‌గూడ మార్చి 28 ప్రభాతవార్త : అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ సంక్షేమన సంఘం ఎన్నికలను ఈనెల 29 ఆదివారం నిర్వహిస్తున్నారు. ఇందుకుగాను అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుని అభ్యర్థులుగా మొగళిరాజు సూర్యుడి గుర్తుతో మరో అభ్యర్థి సుంకన్న చెట్టు గుర్తుతో మరో అభ్యర్థి రాజు యాదవ్ ఇల్లు గుర్తుతో పోటీలో ఉన్నారు. ఎన్నికలు ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించటంతో పాటు అదేరోజు ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల అధికారి సురేందర్ గౌడ్ పేర్కొన్నారు.

వినియోగదారులకు అందుబాటులో చేనేత వస్త్రాలు

ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ హ్యాండీ క్రాఫ్ట్ మేళాలో చేనేత వస్తువులను కొనుగోలు చేస్తున్న వినియోగదారులు.

యూసుఫ్‌గూడ మార్చి 28 ప్రభాతవార్త : చేనేత కార్మికులను అన్ని విధాల ప్రోత్సహించే విధంగా ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ హ్యాండీ క్రాఫ్ట్ మేళాను ఏర్పాటు చేయటం జరిగింది. మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో పెద్ద ఎత్తున ఈ మేళాను ఏర్పాటు చేశారు. మంగళగిరి, ఉప్పాడా, వెంకటగిరి శారీష్, భగల్‌పూర్ శారీష్, డిజైనర్ శారీష్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీష్, లెనిన్ శారీష్, కళంకారి శారీష్, బెంగాల్ కాటన్ శారీష్, లేడీష్ ఫ్యాన్సీ టాప్స్ డిజైనర్ బ్లౌజ్, బెనారస్ శారీష్, ఖాదీ మెటీరియల్, కొండపల్లి టాయ్స్ తదితర వంటి వాటిని అందుబాటులో ఉంచారు. ఈ నెల ప్రారంభమైన ఈ మేళ ఏప్రిల్ 26 వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు అక్బర్ అలీ తెలిపారు.

కూకట్‌పల్లి రామాలయంలో ఘనంగా పట్టాభిషేకం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 28, ప్రభాతవార్త శ్రీరాములవారి కళ్యాణానంతరం శనివారం స్వామివారి పట్టాభిషేక కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. కూకట్‌పల్లి రామాలయంలో శనివారం శ్రీ రాములవారి పట్టాభిషేకాన్ని భక్తజన సందోహం మధ్య వేద పండితులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై పట్టాభిషేక కార్యక్రమాన్ని తిలకించారు. స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ శ్రీరామచంద్రుని ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టిదినేష్ కుమార్, రంగమోహన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర నేరస్థుడు అరెస్ట్


దొంగతనం వివరాలను వెల్లడిస్తున్న సిఐ రాజశేఖర్ రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 28, ప్రభాతవార్త : కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్రాష్ట్ర గృహ చోరీలకు పాల్పడుతున్న నేరస్తుడు ఒకరిని అరెస్ట్ కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. మియాపూర్ హాఫీజ్‌పేట ప్రాంతానికి చెందినపెదవల్లి సంజయ్ కుమార్(25) తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడేవాడని పోలీసులు తెలిపారు. నిందితుడు గతంలో కూడా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో కలిపి పది గృహ చోరీ కేసుల్లో సంబంధం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుండి సుమారు రూ. 2,80,000 విలువ గల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ సందర్భంగా కెపిహెచ్‌బి పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇళ్లను ఖాళీగా వదిలి వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరుతున్నారు.

భక్తిప్రపత్తులతో షిర్డీ సాయిబాబా జన్మదినోత్సవం

- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యం - పురవీధుల్లో స్వామి గ్రామోత్సవం

రామాయలంలో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో బహుమతులు అందుకున్న ముద్ర మంజరి ఆర్ట్స్ అకాడమి విద్యార్థులతో ఆలయ ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట, మార్చి 28, ప్రభాతవార్త : పాతబస్తీ కేశవగిరి రామాయలం 61వ శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక కల్యాణోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం రాత్రి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నృత్యప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ముద్ర మంజరి ఆర్ట్స్ అకాడమికి చెందిన 26 మంది బాలికలు తమ గురువు పుష్ప పర్యవేక్షణలో కూచిపూడి నృత్య రూపకాలను ప్రదర్శించారు. సంగీతానికి అనుగుణంగా వారు చేసిన హావభావాలు మంత్ర ముగ్ధులను చేశాయి. ఆలయ నిర్వాహకులు, అతిథులు నృత్య ప్రదర్శనలో పాల్గొన్న బాలికలను, గురువు పుష్పను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. శ్రీ షిర్డీ సాయిబాబా సంస్థాన్ ఆధ్వర్యంలో 26వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సాయిబాబా జన్మదిన వేడుకలను భక్తిప్రపత్తులతో చేపట్టారు. ఆలయ అర్చకులు పరాంకుశం సుధీర్ కుమారాచార్యులు బాబాకు విశేష పూజలు చేశారు. సమీప బస్తీల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బాబాను దర్శించుకున్నారు. సంధ్యాహారతిలో పాల్గొని సాయిబాబను సేవించారు. శనివారం రాత్రి శ్రీ సీతారామలక్ష్మణ హనుమ సమేత ఉత్సవ విగ్రహాలను అందంగా తీర్చిదిద్దిన రథంలో ఏర్పాటు చేసి పురవీధుల్లో ఊరేగించారు. మంగళ వాయిద్యాలు, బ్యాండు మేళాలతో చాంద్రాయణగుట్ట పరిసర బస్తీలలో గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఉత్సవాలలో ఆలయ ప్రతినిధులు ఎం.ప్రభాకర్‌రాజ్ ముదిరాజ్, కె.శ్రీకాంత్, ఆర్.రామకృష్ణ ముదిరాజ్, ఎస్.అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి మరణానికి కారణమైన నలుగురి అరెస్టు

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ సుధాకర్, ఇన్‌స్పెక్టర్ గోపిలు

చాంద్రాయణగుట్ట, మార్చి 28, ప్రభాతవార్త : యువకుడిపై విచక్షణా రహితంగా దాడిచేసి అతని మరణానికి కారణమైన నల్గురు యువకులను చాంద్రాయణగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం చాంద్రాయణగుట్ట పోలీసుస్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ సుధాకర్, ఇన్‌స్పెక్టర్ గోపి, డిఐ రామస్వామిలతో కలిసి వివరాలు వెల్లడించారు. కందికల్‌గేట్ అహ్మద్ కాలనీ నివాసి, ప్లంబర్ పనిచేసే మొహమ్మద్ సల్మాన్ (23) తన తల్లి సాజీదా బేగంతో కలిసి అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. ఈనెల 22వ తేదీ రాత్రి సుల్తాన్‌షాహిలో ఉండే స్నేహితుడి మహ్మద్ ఇర్ఫాన్ ఇంటికి వెళ్ళాడు. రంజాన్ దవాత్‌లో పాల్గొని 23వ తేదీ తెల్లవారు జామున ఇర్ఫాన్‌తో కలిసి తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఫూల్‌బాగ్ చౌరస్తా సమీపంలో గల కట్టెల దుకాణం వద్దకు రాగానే అక్కడ కొంత మంది యువకులు కూర్చొని ఉన్నారు. వారిలో మహ్మద్ సల్మాన్ స్నేహితుడైన మహ్మద్ ఇర్ఫాన్‌కు చాంద్రాయణగుట్ట ఫూల్‌బాగ్ నివాసి, పాన్‌షాప్ నిర్వహించే సయ్యద్ అబ్దుల్లా (20)తో పరిచయం ఉండటంతో ఇద్దరు మాట్లాడుకుంటున్నారు. ఆ సమయంలో సల్మాన్ వారికి దూరంగా ఉన్నాడు. పాతకక్షలను గుర్తు తెచ్చుకున్న అబ్దుల్లా, సల్మాన్ వద్దకు వెళ్ళి తనను ఎందుకు అలా చూస్తున్నావని అతనిపై పిడిగుద్దులు కురిపించాడు. అదేప్రాంతనికి చెందిన ఫ్యాబ్రికేషన్ పనిచేసే సయ్యద్ అమాన్ (20) సల్మాన్‌పై రాయితో దాడి చేశాడు. కందికల్‌గేట్ నివాసి ఎలక్ట్రిషియన్ షేక్ మతీన్ (25), మెకానిక్ మహ్మద్ సర్వర్ (20)లు సైతం సల్మాన్‌పై విచక్షణా రహితంగా దాడికి దిగారు. ఇర్ఫాన్ వారిని నిలువరించబోగ అతనిని పక్కకు తోసి వేశారు. దాడిలో గాయపడిన సల్మాన్ 23వ తేదీ ఉదయం 9గంటల ప్రాంతంలో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు అతనిని చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతూ 27వ తేదీ శుక్రవారం మధ్యరాత్రి 1.21 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. బాధితుడి తల్లి సాజీదా బేగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. శనివారం నిందితులు పారిపోయేందుకు ప్రయత్నిస్తూ ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ సమీపంలో పట్టుబడ్డారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులు పారిపోకుండా విజయ వంతంగా పట్టుకున్న సబ్ ఇన్‌స్పెక్టర్లు ఎస్.చంద్రారెడ్డి, వి.శ్రీనివాసరావు, జె.కిరణ్ కుమార్, సిబ్బందిని అధికారులు అభినందించారు. కేసు దర్యాప్తులో ఉంది.

రోడ్డు భద్రతా నియమాలు పాటించండి : ఎంవిఐ సురేష్

డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎంవిఐ సురేష్, ట్రాఫిక్ సీఐ దాసు

చాంద్రాయణగుట్ట, మార్చి 28, ప్రభాతవార్త : రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఆర్టీఏ సౌత్‌జోన్ ఎంవిఐ (మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్) సురేష్ కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం. దాసు ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం బండ్లగూడ సౌత్ జోన్ ఆర్టీఏ కార్యాలయ ఆవరణలో డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవిఐ సురేష్ మాట్లాడుతూ సురక్షితమైన ప్రయాణానికి రోడ్డు, ట్రాఫిక్ నియమాలు విధిగా పాటించాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రాణాలకే ముప్పు రావచ్చన్నారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.దాసు మాట్లాడుతూ వాహనదారులు వేగ నియంత్రణ, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం వంటి నియమాలు పాటించాలన్నారు. మద్యం సేవించి, ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, ఆర్టీఓ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

నేడు దోమల మల్లేష్ మాదిగ యాదిలో సభ

హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా తొలి అధ్యక్షుడు, కాచిగూడ ఎస్సీ హాస్టల్ పూర్వ విద్యార్థి, బహుజన రాజకీయ నాయకుడు స్వర్గీయ దోమల మల్లేష్ మాదిగ యాదిలో సభ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం చాకలి ఐలమ్మ గ్యాలరీలో నిర్వహిస్తున్నట్లు ఎం ఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు, కాచిగూడ పూర్వ విద్యార్థి రుద్రవరం లింగస్వామి తెలిపారు. లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్, రచయిత్రి గోగు శ్యామల తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

వందేమాతరం ఒక మహోన్నత భావన : ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ సందీప్

భగత్‌సింగ్‌నగర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ మేడ్చెల్‌జిల్లా ప్రచారక్ సందీప్‌ను సత్కరిస్తున్న భగత్‌సింగ్‌నగర్ నేతలు కోడి ఆదిత్య

కుత్బుల్లాపూర్, మార్చి28 ప్రభాతవార్త వందేమాతరం భారతదేశ స్వాతంత్ర్య మహోన్నత భావనఅని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మేడ్చెల్‌జిల్లా ప్రచారక్ సందీప్ అన్నారు. శనివారం చింతల్ భగత్‌సింగ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో స్థానిక నేతలు కోడి ఆదిత్య ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రాముఖ్యతతోపాటు భారత ఔన్నత్యంలో వందేమాతరం గీతం ప్రశస్తతను ఆయన చాటిచెప్పారు. యావత్‌భారతదేశం ఒకేమాటపై నిలబడేలాచేసిన ఒక మహోన్నత భావనే వందేమాతరం నినాదమన్నారు. కుల, మత, ప్రాంతాలతో సంబంధంలేకుండా యావత్‌భారతదేశాన్ని ఒకేమాటపై నిలిపే ఏకైన పదం వందేమాతరం అన్నారు. కార్యక్రమంలో భారతీయ జనతాయువమోర్చ నాయకులు కోడి ఆదిత్య, ఎబివిపి జిల్లా విభాగ్ కార్యదర్శి. నగేశ్ యువజన విభాగం నాయకులు మృత్యుంజయ్, మహిళావి భాగ్ ప్రతినిధి మౌనిక పాల్గొని మేడ్చెల్ జిల్లా ప్రచారక్ సందీప్‌ను ఘనంగా సత్కరించారు.

విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై తప్పకుండా అవగాహన కల్గి ఉండాలి: ట్రాఫిక్ ఎసిపి లక్ష్మణ్

బేగంపేట మార్చి 28, ప్రభాతవార్త విద్యార్థులు ట్రాఫిక్ నియ మాలపై తప్పకుండా అవగా హన కల్గి ఉండాలని ట్రాఫిక్ ఏసీపీ లక్ష్మణ్ అన్నారు. శనివారం బేగంపేట పాటిగడ్డ ప్రభు త్వ హైస్కూలులో విద్యార్థుల కు ట్రాఫిక్, భద్రతపై అవగా హన కల్పించారు. బేగంపేట టీటీఐ నాగుల అశోక్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసీపీ (అడ్మిన్) లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు పాఠశాల దశ నుంచే ట్రా ఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించుకో వాలని తెలియజేసారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే రోడ్ భద్రతపై అవగాహన కల్గి ఉండా లన్నారు. బేగంపేట టీటీఐ ఇన్స్‌పెక్టర్ నాగుల అశోక్ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదన్నారు. రోడ్ దాటేటపుడు జీబ్రాలైన్లు చూసుకోవాలని, నడవడానికి ఫుట్‌పాత్ ఉపయోగించాలన్నారు. బైక్ నడిపేటప్పుడు ఇద్దరూ హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో 150మంది విద్యార్థులు, హెడ్ మాస్టర్ సూర్య, సిబ్బంది బేగంపేట టీటీఐ సిబ్బంది రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OFs HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DIST AT: MEDCHAL
O. S. No. 132 OF 2026
BETWEEN:
1. Smt Surya Kumari Kasichainula W/o Late Sundara Ram Kasichainula, Aged about 71 years, Occ: House hold, R/o H.No. 12-814, 8 th floor, Trident Grande Apartment, Lakshmi Nagar Colony, Opp: Nelahbour Hood Villas, Gundlapochampally Village, Medchal Mandal, Medchal-Malkajgiri District.
2. K. Kiran Kumar S/o Late Sundara Ram Kasichainula, Aged about 51 years, Occ: Business, R/o H.No. 12-814, 8th floor, Trident Grande Apartment, Lakshmi Nagar Colony, Opp: Nelahbour Hood Villas, Gundlapochampally Village, Medchal Mandal, Medchal-Malkajgiri District
3. K. Nagesh S/o Late Sundara Ram Kasichainula, Aged about 50 years, Occ: Software, R/o Presently residing at U.S.A ....Plaintiff
AND
1. Tahsildar Medchal
2. All concerned .....Defendants
Please take notice that the above suit is filed by the plaintiffs to declare them as legal heirs of Late Sundara Ram Kasichainula and the same is posted on 13-04-2026, if any person/s having any objection / claims kindly appear either in person or through an advocate in the above said court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided accordingly.
// By Order of Court//
C. Krishna
Advocate
R/o H.No. 5-237, Medchal Village
Medchal-Malkjgiri Dist
Cell No. 9848921353

CLASSIFIEDS
CHANGE OF NAME
★ జూటూరు చిన్నరెడ్డిగారి రెడ్డి C/o. జూటూరు చిన్నరెడ్డిగారి రామనారాయణ రెడ్డి అను నేను జూటూరు చిన్నరెడ్డి గారి గౌరీ రెడ్డిగా C/o. రామనారాయణరెడ్డి పేరు మార్పు చేసుకుంటున్నాను ఫోన్: 9247350509.
(Ro.No.80679)
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
సికింద్రాబాద్ జోన్
నిట్ నం. టెండర్ నోటీస్ నం.19/EE-II/Cir-43/SBZ/GHMC/2025-26, తేది: 28.03.2026
పని పేరు: ఎలక్ట్రికల్ పని 01 నం., BT పని 01, అంచనా మొత్తం: (రూ.లక్షలలో) 45.63, బిడ్ దాఖలు ప్రారంభ తేదీ & సమయం/బిడ్ దాఖలు ముగింపు తేదీ & సమయం: 30.03.2026 మ.2.30 గం. 03.04.2026 మ.2.30 గం. అధికారి పేరు చిరునామా & సెల్ నం. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-43, తార్నాక, 7989990947. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-43, SBZ, GHMC
DIPR.No.17772-PP/CL/Advt/1/2025-26, తేది: 28.03.2026

హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మహేష్

హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మహేష్ కు పుష్ప గుచ్ఛాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేస్తున్న నాయకులు, కార్యకర్తలు తదితరులు.

మలక్ పేట, మార్చి 28, ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మలక్ పేట్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్. మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సిహెచ్ మహేష్ ను పలువురు నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చలను అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సిహెచ్ మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రేటర్ లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా తోడ్పడుతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నెరవేరుస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

ఏపిఎయు కాలనీ ధర్మనిలయంలో ఘనంగా సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు

ఏపిఎయు కాలనీ ధర్మనీలయంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు రుద్రరాజు రమేష్ రాజు దంపతులు చిత్రంలో నవీన్ పటాలే, మడిగెల విజయభాస్కర్ రెడ్డి తదితరులు

మలక్ పేట, మార్చ్ 28, ప్రభాతవార్త: ఆస్మాన్ ఘడ్ డివిజన్ ఏపీఎయు కాలనీ ధర్మ నిలయం అమ్మ గారి నిలయంలో ఉత్సవ నిర్వాహకులు రుద్రరాజు రమేష్ రాజు దంపతులు శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ వేడుకలను తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకులు, స్వాధిష్ఠ సేవా సమితి ప్రతినిధులు రుద్రరాజు రమేష్ రాజు, నవీన్ పటాలే, మడిగెల విజయభాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డిలు మాట్లాడుతూ శ్రీరామ మహోత్సవాలను పురస్కరించుకొని ఉగాది నుంచి ప్రతిరోజు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, భక్తిరస, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గత 46 సంవత్సరాల నుంచి ఏపీఎయు కాలనీ ధర్మ నీయం లోని అమ్మగారి నిలయంలో శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మడిగేల లక్ష్మారెడ్డి, చందు ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా సీతారామ చంద్ర స్వామి వారి ఊరేగింపు

స్వామివారి ఊరేగింపులో దేవాలయం ధర్మకర్తలు గౌని చంద్రయ్య, సూపర్వైజర్ గోవర్ధన్ తదితరులు

మలక్ పేట , మార్చ్ 28, ప్రభాతవార్త: దిల్ షుక్ నగర్ శ్రీ మారుతి మందిర్ దేవాలయంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దిల్ షుక్ నగర్ లోని పలు ప్రాంతాలలో మేళా తాళాలు, వాయిద్యాల నడుమ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించగా భక్తులు హారతులతో స్వాగతం పలికారు. దేవాలయం ధర్మకర్తలు చిట్టంపల్లి కిరణ్ కుమార్, గౌని చంద్రయ్య, బొట్టు శ్రీనివాస్, నరేందర్, ఆలయ ఇఒ రవీందర్ రెడ్డి, సూపర్ వైజార్ గోవర్ధన్, ఆలయ అర్చకులు ప్రహ్లాద్ శర్మలతోపాటు నాయకులు బద్దం సురేందర్ రెడ్డి, ధర్మేందర్, సాయికిరణ్, సంతోష్, చిట్టి నాయుడు తదితరుల పలువురు భక్తులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధితో పేదలకు మేరుగైన వైద్య సేవలు : ఎమ్మెల్యే బలాల


లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చేక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

మలక్ పేట ,మార్చి 28, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధితో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లభ్యం అవుతున్నాయని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్ పేట్ నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అహ్మద్ బలాల అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియో గం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

మహావీర్ జయంతి రోజు మాంసం దుకాణాలు మూసి ఉంచాలి : వెటర్నరీ ఆఫీసర్ రవిచంద్ర

సరూర్‌నగర్, మార్చి 28 ప్రభాతవార్త: మహావీర్ జయంతి సందర్భంగా ఈ నెల 31వ తేదీ మంగళవారం అన్ని మాంసం దుకాణాలను మూసి ఉంచాలని జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ రవిచంద్ర సూచించారు. జిహెచ్ఎంసి ఉత్తర్వుల మేరకు మాంసం దుకాణాలతో పాటు జంతు వధశాలలను మూసివేయాలని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ జోన్ కిందకు వచ్చే బడంగ్‌పేట్‌తో పాటు వివిధ సర్కిల్‌లలో మాంసం విక్రేతలు జిహెచ్ఎంసి ఆదేశాలను పాటించాలనీ లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. పోలీసు శాఖ సమన్వయంతో మంగళవారం మాంసం దుకాణాల మూసివేతపై తనిఖీలు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

రోడ్డు ఆక్రమించి అక్రమ నిర్మాణం..అధికారులు చర్యలు చేపట్టండి

ఎల్.బి.నగర్, మార్చి 28 ప్రభాతవార్త: రోడ్డును ఆక్రమించుకొని నిర్మాణం చేపడుతున్న వాటిని అధికారులు అడ్డుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అక్రమ నిర్మాణం జరుగుతుందని అధికారులకు ఫిర్యాదు చేసి వారం రోజులు గడుస్తున్న ఎందుకు పట్టించుకోవడంలేదని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని టెలిఫోన్ కాలనీ రోడ్ నెంబర్ 5లో రోడ్డు ఆక్రమించి గృహ నిర్మాణం జరుగుతుందని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈ.సంజీవరెడ్డి, ప్రధానకార్యదర్శి ఎస్.మధుసూదన్ ఈనెల 23వ తేదీన సరూర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని కూడా అందజేశారు. లేఅవుట్ ప్రకారం నిర్మాణం జరుపుకోవాలని తాము సూచించినప్పటికీ లెక్కచేయకుండా రోడ్డు ఆక్రమణ చేసి జరుపుకోవడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని వారు ఫిర్యాదుల పేర్కొన్నారు. కాగా జిహెచ్ఎంసినే తప్పు

అక్రమ నిర్మాణం జరుగుతున్న దృశ్యం

దొవ పట్టించే విధంగా కొన్ని పత్రాలు కూడా సృష్టించడం జరిగిందని కాలనీ ప్రతినిధులు ఫిర్యాదులో పేర్కొన్నారు. 40 సీట్ల లో ఉన్న రోడ్డును 30 ఫీట్ల రోడ్డుగా పత్రాలలో చూపించి అధికారులను కూడా నిర్మాణదారులు పక్కదొవ పట్టించారని ఫిర్యాదులో తెలిపారు. రోడ్డును ఆక్రమించుకొని నిర్మాణం జరుపుతున్న విషయాన్ని జిహెచ్ఎంసి అధికారులు పరిశీలించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో మహిళా సాధికారత : బిజెపి

రామంతాపూర్, మార్చి 28 ప్రభాతవార్త : మహిళా సాధికారత సాధన కోసం కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రామంతాపూర్‌లో జరిగిన ప్రగతి మహిళా సంస్థ అధ్యక్షురాలు గీతా పటేల్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్‌రెడ్డి, బిజెపి మహిళా అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, మాజీ కార్పొరేటర్ బందారు శ్రీవాణి, బండి పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్‌రెడ్డిలు మాట్లాడుతూ పపంచంలో మహిళలకు పెద్దపీట వేసే సంస్కృతి ఒక్క భారతీయ సంస్కృతి మాత్రమే ఉందని అన్నారు. ప్రతి మహిళా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమైనట్లని తెలిపారు. బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళల

ప్రగతి మహిళా సంస్థ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, సుభాష్‌రెడ్డి, డా.శిల్పారెడ్డి, బండారు శ్రీవాణి తదితరులు

కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా రాణించాలని సూచించారు. ప్రగతి మహిళా సంస్థ అధ్యక్షురాలు ఎస్.గీతా పటేల్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా రాణించేందుకు కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో తమ సంస్థ ద్వారా తగు చేయూత అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

అధిక ఇంటిపన్నుల తగ్గింపు కోసం జరిగే సమావేశాన్ని విజయవంతం చేయండి : మేకల రవీందర్‌రెడ్డి

సరూర్‌నగర్, మార్చి 28 ప్రభాతవార్త: జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలో అధికంగా ఉన్న ఇంటి పన్నుల తగ్గింపు విషయమై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విషయంలో కర్మన్‌ఘాట్ ఇన్నర్ రింగ్ రోడ్డులోని వంగ అనంతరెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం ఉదయం నిర్వహిస్తున్న కీలక సమావేశాన్ని విజయవంతం చేయాలని సమావేశ ముఖ్య నిర్వాహకుడు, జిల్లెలగూడ మాజీ ఉప సర్పంచ్, వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి కోరారు. అటు జిహెచ్ఎంసి పరిధిలో గానీ ఇటు బడంగ్‌పేట్ పాత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గానీ ఎక్కడా లేని విధంగా జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలోనే అత్యధికంగా ఇంటి పన్నులు ఉండడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం అవుతున్న నేపథ్యంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రారంభమయ్యే 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు కట్టాలా? వద్దా? అనే విషయంపై అదే విధంగా ఇష్టారాజ్యంగా పెంచిన ఇంటి పన్నుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లాలనే విషయంపై జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలోని అన్ని కాలనీల సంక్షేమ సంఘాలు, కాలనీవాసులు, పాత గ్రామాలు, వీకర్ సెక్షన్ ప్రాంతాల ప్రజలతో ఈ సమావేశంలో చర్చించి వారి అభిప్రాయాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అధిక పన్నులు తగ్గించే వరకు పోరాటం ఆగదనే విషయాన్ని ఈ సమావేశంలో స్పష్టం చేస్తూ ఏకాభిప్రాయంతో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాకుండా అంతే కాకుండా ఏ పార్టీకి సంబంధం లేకుండా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలోని అన్ని ప్రాంతాల నుండి ఇళ్ళ యజమానులు (టాక్స్ పేయర్స్) అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రవీందర్‌రెడ్డి కోరారు.

మాజీ ఎమ్మెల్యే రాములు సంతాప సభ గోడ పత్రిక ఆవిష్కరణ

తుర్కయంజాల్ మార్చి27,ప్రభాతవార్త
ఆదిభట్ల సర్కిల్ తుర్క యంజాల్ డివిజన్ అంబేద్కర్ చౌరస్తా లో సిపిఐ ఆదిభట్ల సర్కిల్ సమితి కార్యదర్శి కాటం రాజ్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి కాటం రాజ్ మాట్లాడుతూ కొండిగారి రాములు అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా నిలబడ్డారని అన్నారు. కష్టాలలో వున్న ప్రజలకు అండగా నిల్చారు, అసెంబ్లీ లో ప్రజల గొంతుక అయ్యారని అన్నారు, వేలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంపిణి చేసారని అన్నారు, మార్చి 31 న, ఇబ్రహీంపట్నం, భరత్ గార్డెన్ లో జరిగే సంతాప సభకు పార్టీలకు అతీతంగా తరలిరావాలని పిలిపు నిచ్చారు.ఈ సంతాప సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు, వివిధ పార్టీలకు సంబంధించిన ఎమ్మెల్యేలు మరియు అధికారులు హాజరఔతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి శివకుమార్, సిపిఐ నాయకులు శివ ప్రసాద్, భాస్కర్, ఆనంద్, రెడ్యా నాయక్, హనుమంత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

స్థిరమైన వస్త్ర సంస్కృతికి ప్రోత్సాహం

అత్తాపూర్ మార్చి28,ప్రభాతవార్త : సహజ రంగుల వినియోగం ద్వారా స్థిరమైన వస్త్ర సంస్కృతికి ప్రోత్సాహం లభిస్తుందని పలువురు పేర్కొన్నారు. శనివారం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ అప్పారెల్ అండ్ టెక్స్టైల్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్ర ప్లాంట్ టు పాటెర్న్ : ఎ హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ ఆన్ మాస్టరింగ్ నేచురల్ డైయింగ్ అనే శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో డిసైజింగ్, మోర్డాంటింగ్ ,మైరోబాలన్ ట్రీట్మెంట్,వివిధ టైం-అండ్-డై పద్ధతుల ప్రదన్శనల,హ్యాండ్స్ ఆన్ సెషన్లపై శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... సహజ రంగుల ప్రాముఖ్యత ,వనరుల ,ఉపయోగాలపై అవగాహన కల్పించారు.అద్దిన వస్త్రాల ఫినిషింగ్,నిల్వ ,సంరక్షణ పద్ధతులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. శిక్షణార్థులు నైపుణ్యాలను సమర్థవంతంగా ఉపయోగించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డా.కె.వి రమణ రావు,డా.వి విజయ లక్ష్మీ,ఆర్గనైజింగ్ టీమ్ డా.శిరిష దీప్తి,ఎస్ .లక్ష్మీ పూజ,డా.పుష్పలత, పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం

ఉప్పల్, మార్చి 28 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం విజయవాడకు చెందిన కూచిపూడి నాట్య గురువు గోనుగుంట శైల శ్రీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. ఈ సందర్భంగా వినాయక కౌతం, బ్రహ్మాంజలి, కులుకాగా నడవరో, బ్రోచేవారు ఎవరురా, నీలమేఘ శరీర, తీరు తీరు జవరాల, నారాయణతే నమో నమో, కంజదళయాదాక్షి, క్షీర సాగర శయన, బృందావన నిలయే, కృష్ణ శబ్దం తదితర అంశాలను కళాకారులు సత్యనందిని, లావణ్య, కళ్యాణి, చంద్రవర్షిణి, ఆరోహి, కృతిక, శైలజ, రితిక, రమ్య సాహితి, అవికా,ఖ్యాతిక, భావన ప్రదర్శించి మెప్పించారు.

ద్వారకామాయి పీఠంలో ముగిసిన శ్రీరామ నవమి ఉత్సవాలు

వేడుకలకు హాజరైన పొంగులేటి సుధాకర్‌రెడ్డిని సన్మానించి ఆశీర్వదించిన పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ

సరూర్‌నగర్, మార్చి 28 ప్రభాతవార్త: ప్రథమ దత్తావతారమైన శ్రీపాద శ్రీవల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన శ్రీదత్త సిద్ధాంత ఆదికర్త, మీర్‌పేట్ శ్రీద్వారకామాయి సాయిబాబా పీఠాధిపతి పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ మంగళ శాసనములతో కనుల పండువగా నిర్వహించిన శ్రీరామ నవమి, కళ్యాణోత్సవ ఘట్టాలు ఘనంగా ముగిసాయి. ఉత్సవాల సందర్భంగా స్వామీజీ కరకమలములచే పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపారు. కాగా పీఠంలో జరిగిన వేడుకలకు తమిళనాడు రాష్ట్ర బిజెపి మాజీ ఇంచార్జి, బిజెపి జాతీయ కోర్ కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామీజీ ఆయనను సన్మానించి వేద ఆశీర్వచనం చేశారు. ఉత్సవాల్లో పీఠం మాతాజీ మలాది విజయశ్రీతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఉప్పర్‌పల్లిలో సీతారామచంద్రుల కళ్యాణం

అత్తాపూర్ మార్చి28, ప్రభాతవార్త :



శ్రీరామ నవమి సందర్భంగా ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సీతారామచంద్రుల కళ్యాణం మహోత్సవంలో ఉప్పరపల్లి గ్రామస్థులు, వివిధ కాలనీల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి సీతారాముల ఆశీ స్సులు పొందారు.అనంతరం బిజెపి నేత బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ...కళ్యాణ మహోత్సవం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ పెద్దలు,నాయకులు, కృతజ్ఞతలు తెలిపారు.

తలసేమియా బాధితుల సహాయార్థం రక్తదాన శిబిరం

తలసేమియా బాధితులకు రక్తదానం చేస్తున్న యువకులు

వనస్థలిపురం. మార్చి.28.ప్రభాతవార్త
మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటి అధ్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం వైదేహి నగర్ పార్క్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రక్తదానం చెసిన యువకులను ఆయన అభినందించి... వారికీ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అరవింద్ రెడ్డి మాట్లాడుతూ..రక్తదానం ప్రాణ దానంతో సమానమని... ఇతర దానాల కంటే రక్త దానం గొప్పదని అన్నారు. రక్తదాతలే నిజమైన హీరోలు అని అన్నారు. సామాజిక బాధ్యతతో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన చేపూరి శంకర్ ను ఆయన అభినందించారు. అనంతరం చేపూరి శంకర్ మాట్లాడుతూ... తలసేమియా బాధితుల కోసం రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి... రక్తం సేకరించి రెడ్ క్రాస్ సొసైటీకి అందజేస్తున్నామని అన్నారు.. దేశంలో రోజుకు 12 వేల మంది తలసేమియా బాధితులు మరణిస్తున్నారని..వారి ప్రాణాలు కాపాడడానికి యువత ముందుకు వచ్చి రక్త దానం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో విశిష్ట అతిథి వి రత్నాకర్ ఇమ్మడి బుచ్చయ్య లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎవరెస్టు కలాం ఫౌండేషన్ శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మనోజ్, రామకృష్ణ ప్రముఖ సంఘ సేవకురాలు చేపూరి సునీత మాజీ కాలనీ అధ్యక్షులు కృష్ణ గంజి వెంకటేశం శ్రీశైలం రాణి సందీప్ తదితరులు పాల్గొన్నారు

ఐవిఎఫ్ బలోపేతానికి కృషి చేయాలి:ఉప్పల శ్రీనివాస్‌గుప్త

నియామక పత్రం అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

ఎల్.బి.నగర్, మార్చి 28 ప్రభాతవార్త: ఐవిఎఫ్ బలోపేతానికి కృషి చేయాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో నూతన కమిటీ సభ్యులకు శనివారం నియామక పత్రాలను శ్రీనివాస్‌గుప్త అందజేశారు. ఐవిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా కొంపల్లి సత్యనారాయణగుప్త, ప్రగతినగర్ డివిజన్ అధ్యక్షుడు అజయ్, జాయింట్‌సెక్రటరీ భరత్, పవన్, కోశాధికారిగా భార్గవ్, పీఆర్వో హరి,వైస్ ప్రెసిడెంట్స్ రాంబాబు, సప్తగిరి, పూర్ణచందర్, సనత్‌కుమార్, కార్యదర్శిగా సంతోష్, బోడుప్పల్ డివిజన్ మహిళ అధ్యక్షురాలిగా కొంపల్లి కృష్ణవేణి, కుత్బుల్లాపూర్ మహిళ అధ్యక్షురాలు కొంపల్లి అనురాధ, కూకట్పల్లి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ దారం సరిత, డివిజన్ అధ్యక్షుడు దారం సంతోష్, బోడుప్పల్ డివిజన్ ప్రెసిడెంట్ కొంపల్లి ఉమశంకర్‌లకు ఆయన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. నూతన నియామక పత్రాలు అందుకున్న వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్‌గుప్త, యూత్ అధ్యక్షుడు కట్ట రవికుమార్ గుప్త, ప్రెసిడెంట్ కొండపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల శోభాయాత్ర

ఊరేగింపుగా తరలి వెళ్తున్న రామభక్తులు

ఎల్.బి.నగర్, మార్చి 28 ప్రభాతవార్త: శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం అనంతరం శోభాయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాషాయం జెండాలు పట్టుకొని, జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ ప్రజలు పెద్దఎత్తున శోభాయాత్రలో పాల్గొన్నారు. చైతన్యపురి డివిజన్‌లోని ఇందిరానగర్, రామాలయం నుండి శ్రీరాముని ఊరేగింపు సంబోజు సాయితరుణ్, సంబోజు మాధవాచారిల నాయకత్వంలో చైతన్యపురి డివిజన్ కాలనీలో బస్తీల నుంచి పెద్దఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభయాత్ర కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు కృష్ణప్రకాష్, శ్రీనివాస్, సత్యం, పార్ల శివ, చిన్నగౌడ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కాషాయ జెండాలు ఊపుతూ జైశ్రీరామ్ నినాదాలతో శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రకు కాలనీవాసులు అడుగడుగునా హారతులతో స్వాగతం పలికారు.

కర్మన్‌ఘాట్ పేరుతో నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలి : రఘుమారెడ్డి

సైదాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: నియోజకవర్గాల పునర్విభజనలో కర్మన్‌ఘాట్ పేరుతో కొత్త నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం పాలక మండలి మాజీ ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో ఎల్బినగర్‌లో రెండు, మహేశ్వరంలో రెండు చొప్పున నియోజకవర్గాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. హయత్‌నగర్ నియోజకవర్గంతో పాటు మహిమాన్వితమైన కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఉన్న కర్మన్‌ఘాట్ ప్రాంతం పేరుతో కొత్త నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు : రాజశేఖర్‌రెడ్డి


ఎంటమాలజి సిబ్బందితో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. చెరువులో గుర్రపు డెక్క పెరిగిపోవడంతో పరిసర కాలనీలలో దోమల బెడద తీవ్రంగా ఉందన్నారు. గత వారం రోజులుగా దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. గుర్రపుడెక్కను తొలగించే పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. వీలైనంత త్వరగా గుర్రపుడెక్క, పూడికతీత పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. డివిజన్‌లోని అన్ని కాలనీలలో ఫాగింగ్ చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజి సూపర్‌వైజర్ శ్యాంసుందర్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

బైరామల్‌గూడలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ.39 లక్షలు మంజూరు

సైదాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: బైరామల్‌గూడలోని గండమ్మ దేవాలయం వద్ద సిసి రోడ్డుకు రూ.39 లక్షలు మంజూరు అయినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. దేవాలయం వద్ద వరదనీరు నిలుస్తుందని స్థానికులు గతంలో ఎల్బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మధుయాష్కీకి ఫిర్యాదు చేయడంతో, ఆయన అధికారులతో మాట్లాడి రూ.42లక్షలతో వరదనీటి పైపులైన్లను వేయించడం జరిగిందని, పైపులైన్ పనుల వల్ల రోడ్డు ధ్వంసం కావడంతో నూతనంగా రోడ్డు నిర్మాణానికి రూ.39లక్షలు మంజూరు చేయించడం జరిగిందని వారు తెలిపారు.

చికెన్ వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం ఇస్తున్న చికెన్ సెంటర్ నిర్వాహకులు

ఉప్పల్, మార్చి 28 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర చికెన్ సెంటర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు వ్యాపారులు శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి పలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా పెద్ద పౌల్ట్రీ వ్యాపారులు చికెన్ ధరలను నియంత్రిస్తూ చిన్న స్థాయి చికెన్ షాప్ యజమానులపై తీవ్ర ఆర్థిక ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. దీంతో చిన్న వ్యాపారులు తీవ్ర నష్టాలను చవిచూస్తూ, వేలాది కుటుంబాలు జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఏప్రిల్ ఒకటి నుంచి సమ్మె చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు వరుణ్ యాదవ్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షుడు హుస్సేన్ ప్రధాన కార్యదర్శి టిజు తామస్, కోశాధికారి సిమ్ముల శ్రీపతిరెడ్డి, సంయుక్త కార్యదర్శి యం.డి. అబ్బాస్, కమిటి సభ్యులు యం.శివకుమార్, జె. కర్ణజీ పాల్గొన్నారు.

ఉప్పల్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

ఉప్పల్ శ్రీరామకాలనీలో అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 28 ప్రభాతవార్త : ఉప్పల్ శ్రీరామ కాలనీ సీతారామ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఉత్సవాల సందర్భంగా అన్నదానం చేస్తున్నారని, ఆర్యవైశ్యులు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి పేదల కోసం తమ వంతు పాటుపడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నేతలు బిక్కుమళ్ల అంజయ్య గుప్తా, బిక్కుమళ్ల దయానంద్ గుప్తా అర్థం రాములు గుప్తా, బిక్కుమళ్ల అశోక్ గుప్తా, ,బిక్కుమళ్ల సుధాకర్ గుప్తా, బిక్కుమళ్ల జగన్నాథ్ గుప్తా, బిక్కుమళ్ల సంతోష్ గుప్తా, బిక్కుమళ్ల నవీన్ గుప్తా ,బిక్కుమళ్ల రాకేష్ గుప్తా, రాకేష్ గుప్తా, రాఘవేందర్ గుప్తా, ఈగ అంజనేయులు, పూజారి హనుమంత్,బిక్కుమళ్ల రవి గుప్తా,గణేష్ నాయక్ పాల్గొన్నారు.

ఉప్పల్ సర్వే వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కంచండి

ఉప్పల్ సర్వే వద్ద ట్రాఫిక్ సమస్యలను పరిశీలిస్తున్న బన్నాల ప్రవీణ్, ట్రాఫిక్ ఎసిపి, సిఐ ఇతర అధికారులు

ఉప్పల్, మార్చి 28 ప్రభాతవార్త : ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా, పిస్తాహౌస్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యను పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని ట్రాఫిక్ ఎసిపి సంపత్‌కుమార్, సిఐ నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ విజ్ఞప్తి మేరకు శనివారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద నిత్యం ట్రాఫిక్ రద్దీ ఏర్పడి వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదు చేశారు. బీరప్పగడ్డకు వచ్చే వాహనదారులకు అసౌకర్యం లేకుండా చూడాలని కోరారు. సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్వే వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు అయ్యిందని బన్నాల ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం. శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ గౌడ్, శ్యామ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పేదలకు వరం : ఎం.పరమేశ్వర్‌రెడ్డి


లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్‌లు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 28 ప్రభాతవార్త : సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరంలాంటిదని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం చిలుకానగర్ న్యూ రాంనగర్ కాలనీకి చెందిన రాధా రామ్ ఆరాధ్య అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేరారు. దీంతో చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆకిటి ఆగం రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మొలకలపల్లి రాజేష్ ముదిరాజ్ తెలియజేయడంతో స్పందించి పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకుని వచ్చారు.దీంతో ఆయన స్పందించి అత్యవసర చికిత్స నిమిత్తం సిఎం సహాయ నిధి పథకం కింద రూ. 50వేలు మంజూరు చేయించారు. బాధిత కుటుంబానికి చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాకారం లక్ష్మణ్, గణేష్ నాయక్, కంది శ్రవణ్ రెడ్డి, బాలయ్య బాబు, కిషన్ నాయక్, విజయ్ కుమార్, గొరిగే మహేష్, రాజన్న, నాయక్, సర్ఫరాజ్, బాకారం అరుణ్, ధర్మేందర్ నాయక్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.